నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 11 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 20



## నేడే వరంగల్ లో జాబ్ మేళా

నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి కొండా సురేఖ

2 లో





8 లో

ప్రపంచ దేశాల సుందరీమణుల

## వరంగల్ పర్యటన ఏర్పాట్లను సిద్ధం చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



# ఇచ్చిన మాట తప్పారని.... ఊరంతా కదిలారు

- గ్రామ తరలింపు పై కదం తొక్కిన పరశురాంపల్లి గ్రామస్థులు
- ఓసి త్రీ ప్రధాన రహదారిపై టెంట్ వేసే ప్రయత్నం
- క్రిమిసంహారక మందు డబ్బాలతో వచ్చిన గ్రామస్థులు
- అడ్డుకున్న పోలీసులు
- ఇరు వర్గాల మధ్య తోపులాట
- గ్రామస్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన పోలీసులు
- మూడు గంటల పాటు కొనసాగిన ఆందోళన
- ఐదు రోజుల్లో సింగరేణి సీఎండితో మాట్లాడిస్తానని హామీ
- లిఖితపూర్వక హామీ ఇచ్చిన జిఎం
- జిఎం హామీతో ఆందోళన విరమించిన గ్రామస్థులు
- ఆందోళన వద్ద సంయమనం పాటించిన పోలీసులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం రూరల్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్: నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు స్పందించకపోవడంతో పరశురాంపల్లి గ్రామస్థులు తరలింపు అంశంపై గురువారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఉదయం ఓసి త్రీ ప్రధాన రహదారిపై బైఠాయించి టెంటు వేసే ప్రయత్నం చేశారు. ఆందోళన కార్యక్రమానికి వచ్చే సమయంలో మిగతా 2లో..



## అంబరాన్నంటేలా రజతోత్సవ సంబరాలు

సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి



ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ సూర్య): బి ఆర్ ఎస్ రజతోత్సవ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈనెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే భారీ బహిరంగ సభా స్థలాన్ని ఆయన గురువారం పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిగతా 4లో..

## వాహనాలను తీసుకవెళ్లండి

పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

6 లో



జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే రేవూరి



2 లో

## ఇచ్చిన మాట తప్పారని...

# ఊరంతా కదిలారు



మొదటి పేజీ తరువాయి..

కొద్ది మంది గ్రామస్థులు తమ వెంట క్రిమిసంహారకమందు డబ్బాలను వెంట తెచ్చుకున్నారు. అవసరమైతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళనకు దిగారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. వారి వద్ద నుండి క్రిమిసంహారక మందు డబ్బాలను లాక్కున్నారు. ఇది ఇలా ఉండగా గత నెల 10న మా గ్రామాన్ని తరలించి న్యాయం చేస్తామని చెప్పి ఒకపక్క కాలుష్యం మరోపక్క బ్లాస్టింగ్ మోతలతో ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకు దిగిన పరుశురాంపల్లి గ్రామస్థులకు సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పోలీసు అధికారులు నచ్చజెప్పి నెల రోజుల్లో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అప్పటినుండి ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తిరిగి మళ్లీ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాలుష్యం నుండి కాపాడాలంటూ మా గ్రామాన్ని తరలించాలని ఆందోళనకు దిగడంతో ఓసి త్రీ రహదారిపై ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ముందస్తు సమాచారం తెలుసుకున్న పోలీసులు సకాలంలో అక్కడికి చేరుకొని రోడ్డుపై టెంటు వేయకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్థులు పోలీసుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. పరిస్థితి చేయి దాటి పోతుండడంతో చిట్యాల సిఐ



మల్లేష్ , గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై సందీప్ కుమార్, మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, భూపాలపల్లి ఎస్సై మచ్చ సాంబమూర్తి, ట్రైనీ ఎస్ ఐ అమూల్య లు ఆందోళన వద్ద గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు సంయమనం పాటించారు. అయినప్పటికీ తమ సమస్యను పరిష్కరించాలని లేదంటే తమ వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించడంతో పరిస్థితి చేయి దాటి పోతుండడంతో స్థానిక పోలీసులు సింగరేణి అధికారులతో మాట్లాడి సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డిని పిఓ బిక్షమయ్య, మేనేజర్ శ్రీనివాస్ లను ఆందోళన వద్దకు పిలిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గోడును వెల్లబోసుకోగా సింగరేణి జిఎం స్పందించి ఐదు రోజుల్లో గా పరశురాం పల్లి సమస్యను సింగరేణి సిఎండి దృష్టికి తీసుకెళ్లే విధంగా గ్రామస్థులను అక్కడికి తీసుకెళ్తానని లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. సుమారు నాలుగు గంటల పాటు ఓసి త్రీ రహదారిపై ఆందోళన కొనసాగింది.





## నేడే వరంగల్ లో

# జాబ్ మేళా

### నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

### మంత్రి కొండా సురేఖ

వరంగల్, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న (నేడు) వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టరులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు హోటల్స్, కన్వెన్షన్ లో ప్రారంభం అవుతుందని మంత్రి తెలిపారు.

## జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల రూరల్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య: దేశంలోనే ఎక్కడ లేని విధంగా చరిత్రనే తిరిగి రాసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం పోచారం గ్రామంలో కోడెపాక సంపత్ రాణి ల సన్న బియ్యం లబ్ధిదారుని ఇంటిలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, తినేందుకు సన్నబియ్యం మార్కెట్లో కొనుక్కుని తినేవారు అని అన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తిండి పెట్టేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సన్నబియ్యం తీసుకుని సంతోషంగా ఉన్నారని ప్రభుత్వాన్ని పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు అని కొనియాడారు.సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషక ఆహారాన్ని



సమృద్ధిగా అందుకునేలా పథకం రూపొందించబడిందన్నారు. సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమలను సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ. తహసిల్దార్ విజయలక్ష్మి. ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు. సీఐ క్రాంతి కుమార్. పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. మండల మాజీ ఎంపీపీ స్వర్ణలత. కాంగ్రెస్ గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

### జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విన్ కుమార్

గీసుగొండ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్(సూర్య): వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు కృషి చేయాలని,ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విన్ కుమార్ అన్నారు.గురువారం 15వ డివిజన్ గొర్రెకుంటలో డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ ఆద్వర్యంలో గావ్ చలో... బస్తీ చలో.. కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విన్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, బీజేపీ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ రమేష్ ,జిల్లా సీనియర్ నాయకులు రఘుపతి,స్వామి, నాగరాజు,ల్యాదెళ్ల సంధ్య ,బందెల రేణుక, పాలకుర్తి రాజేష్ గౌడ్ పిల్లల రవీందర్ గౌడ్,మల్లికార్జున్,అవినాష్, గుండెబోయిన రంజిత్ గుండబోయిన అనూష,శివ మంద కొర్నేలు, తలుగుల అనిల్,కందుల రవి,వర్మ పాల్గొన్నారు.కాగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన పాలకుర్తి రవి గౌడ్ బీజేపీలో చేరారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల

# బలోపేతానికి చర్యలు చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి, నూతన సహకార సంఘాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, నూతన సంఘాల ఏర్పాటు సంబంధించిన అంశాలపై నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి, సహకార,వ్యవసాయ, పౌర సరఫరాలు, మత్స్య, మార్కెటింగ్, పశు సంవర్ధక మరియు డెయిరీ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, కొత్తగా ఏర్పాటుకు వచ్చిన ప్రతిపాదనలు జిల్లా సహకార అధికారి బి.సంజీవ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు వివరించారు. అందుకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బైలాలూ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఈ సేవల కామన్ సర్వీస్ సెంటర్లు, కిసాన్ సమృద్ధి కేంద్రాలు, మైక్రో ఏటీఎంలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను , జనరిక్



ఔషధ కేంద్రాల ఏర్పాటు గురించి అంశాలను సంజీవ రెడ్డి వెల్లడించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టు పడితే లాభాలే !




**మల్బరీకి ప్రభుత్వ ప్రోత్సాహం**

**ఏడాదికి ఎకరాకు రూ.లక్ష లాభం**

**పట్టు పరిశ్రమ జిల్లా సంచాలకులు - అనసూయ**

**గంగదేవిపల్లి గ్రామంలో పట్టు సాగుపై**

**రైతులకు అవగాహన**

గీసుగొండ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య): మల్బరి సాగుతో రైతులు లాభాలు ఆర్జించవచ్చని పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ తెలిపారు.గురువారం గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో గీసుగొండ,దుగ్గొండి,ఖిలా వరంగల్, నర్సంపేట మండలాలకు చెందిన రైతులకు మల్బరీ సాగు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ జిల్లా సంచాలకులు అనసూయ మాట్లాడుతూ పట్టు పరిశ్రమకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని,మల్బరీ సాగు, మొక్కలు,పట్టుపురుగుల పెంపకం,షెడ్డు నిర్మాణానికి రూ.4లక్షల వరకు రాయితీ కల్పిస్తుందని తెలిపారు.రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టిపెట్టాలని సూచించారు.రైతులకు మేలు.ఆ దిశగా ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ అవి అనుకున్న మేరకు రైతులకు పూర్తి స్థాయిలో అందడంలేదని అన్నారు.వాణిజ్య పంటలైన పత్తి,మిరప సాగు చేస్తూ ఏటా నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని,ఈ క్రమం లో ప్రభుత్వం పట్టు పరిశ్రమకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని,తక్కువ కూలీలు, నీటి సదుపాయంతో పాటు,మందుల ఖర్చులు లేకుండా ఏడాదికి 5 పంటలకు మించి తీస్తూ ఎకరం సాగులో నికరంగా లక్ష రూపాయలు లాభాన్ని పొందేందుకు పట్టు పరిశ్రమ ఉపయోగపడు తుందన్నారు.కార్యక్రమంలో అరవింద్,సోయఫ్ ఖాన్, రైతులు పాల్గొన్నారు.

## గ్రేటర్ కార్పొరేషన్ ముందు వరంగల్ జిల్లా

## ఐజెయు యూనియన్ నేతల సంబురాలు



వరంగల్ టౌన్ ,ఏప్రిల్ 10 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా ఐజెయు నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఐ జె యు వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రాంచందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు పేలుస్తూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం పలువురు జర్నలిస్ట్ లు నూతన కమిటీ కి అభినందనలు తెలియజేస్తూ, నూతన కమిటీ జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు కుర్న వెంకటేశ్వర్లు, జన్ను స్వామి, జాయింట్ సెక్రటరీ బొమ్మగాని అశోక్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు బాబర్, హుస్సేన్ పాషా, అక్రం సీనియర్ నాయకులు సంగోజు రవి, పిన్నా శివకుమార్,బుదారపు శ్రీను, బొడ్ల రవీంద్రనాథ్, విజయ్ రాజ్, నయింపాషా, పెరుమాండ్ల మధుసూదన్, కందుల శ్రీధర్, దివ్వెల పూర్ణ చందర్, సంతోష్, రాజేందర్, ఇస్మాయిల్,సాజిద్ పాషా, ఓంప్రకాష్, కూచన సంతోష్, గణేష్, జన్ను శ్యామ్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



కాటారం ,ఏప్రిల్ 10 , మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రం లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మంథని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో రంగు లక్ష్మీనారాయణ, రోడ్డు ప్రమాదంలో పస్తం ఉప్పలయ్య లు మృతి చెందారు. గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరమశించి సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల ఇన్చార్జ్ జోడు శ్రీనివాస్,పంతకాని సదువలి, కొండగొర్ల వెంకటస్వామి,శ్రీలక్ష్మి చౌదరి, జక్కు శ్రావణ్, వంగల రాజేంద్రచారి ,చీమల వంశీ, తైనేని సతీష్ గుండ్లపల్లి అశోక్, జాడి శ్రీశైలం, జగిరి మహేష్, పసుల శంకర్, గంట సమ్మయ్య, అనుమల రమేష్,పోడేటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

### రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీ

మల్హర్, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన తాడిచర్ల లో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ తో కలిసి పలు రేషన్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని అన్ని చౌక దుకాణాల్లో బియ్యం స్టాక్ చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తిసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 77శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందాలని తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాల నమోదు పరికరాన్ని పరిశీలించారు. ఎటువంటి ఆలస్యం చేయకుండా లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. అనంతరం రేషన్ కార్డు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తహసీల్దార్ కె రవి కుమార్, ఆర్ఐ తదితరులు ఉన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో పలుచోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లో గా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లు, తదితర అంశాలను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గన్ని సంచుల కొరత, ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటేలా రజతోత్సవ సంబరాలు



మొదటి పేజీ తరువాయి..

సభకు చేరుకునే రోడ్ మ్యాప్ ను, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాతికేళ్ల కిందట ఆవిర్భవించిన గులాబీ జెండా ప్రస్థాన సభకు ప్రజల్లో భారీగా స్పందన ఉందన్నారు. రజతోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 లక్షలకు పైగా ప్రజలు రానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనను, కాంగ్రెస్ పాలనను ప్రజలు పోల్చుకుంటున్నారన్నారు. అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను కాపాడటం ఒక్క కేసీఆర్ తోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నట్లు చెప్పారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను, కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. 25 సంవత్సరాల గులాబీ సంబరాల్లో ప్రజలందరూ పాలుపంచుకోవాలని, పార్టీలకతీతంగా భారీ బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యతిరేకులను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు ఎల్. రమణ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయ పరిధిలో నిర్మిస్తోన్న మోడల్ హౌస్ పనులు, అలాగే స్థానిక మండలంలోని తానేదార్ పల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయా లబ్ధిదారులతో మాట్లాడారు. భూమి పూజ ఎప్పుడు చేశారు, మొరం ఎక్కడ నుంచి తీసుకొచ్చారు, ఏ ఇసుక ఉపయోగిస్తున్నారు అని అడిగి తెలుసు కున్నారు. ఈ మేరకు 15వ తేదిన భూమి పూజ చేశామని, మొరాన్ని స్థానికంగా తీసుకొచ్చామని,





గోదావరి ఇసుకను ఉపయోగిస్తున్నామని కలెక్టర్ కు లబ్ధిదారులు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్ లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్): ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను, దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు. తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు. మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈసిఐఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం




విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. దిశ ఫౌండేషన్, ఇంగ్లీష్ వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది. ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు. గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు. ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున గురువారం కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి

# సన్న బియ్యం అందజేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### రాజీవ్ యువవికాసం పథకం ఆన్లైన్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

### ప్యాడి సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్







నెల్లికుదురు ఏప్రిల్10 మేజర్ న్యూస్(సూర్య) : రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నవేయం అందజేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని3114010 నెంబర్ మద్ది బుజ్జమ్మ చౌక ధరల దుకాణాలలోసన్న బియ్యం పంపిణీ పరిశీలించి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నితనిఖీ చేసి,ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ వికాస్ పథకంలో దరఖాస్తుల ద్వారా ఆన్లైన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించి, మండలంలోని మునిగలవీడుప్యాడి సెంటర్ ను పరిశీలించారు. అనంతరంఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పథకంలో అర్హులైనవారికి అందజేయాలని,రాజీవ్ యువ వికాస పథకంలోవేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండాతాగిన సౌకర్యాలు కల్పిస్తూ ఇబ్బందులు లేకుండాదరఖాస్తుల ద్వారా ఆన్లైన్ ప్రక్రియనిర్వహించాలని అన్నారు. దరఖాస్తులకు కావలసిన అన్నిఏర్పాట్లను సేవాకేంద్రంలో ఏర్పాటు చేయాలని అన్నారు.పిపిసి మునిగలవీడు ప్యాడి సెంటర్లోరానున్నవి అధిక వర్షాలు కావడంతో రైతులు నష్టపోకుండాతగుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జస్వంత్ సింగ్,డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్,తాసిల్దార్ కే రాజు,ఎంపీడీవో బాలరాజు,ఆర్ ఐ అబ్దుల్ రహమాన్,ఎంపీ ఓ పద్మ,ఏఈఓ ప్రతిభ,సీఈవోకత్తుల వెంకన్న,శ్రీరామ్ రంజిత్,సెంటర్ ఇన్చార్జ్ తుప్పతూరి వినోద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిశారద తదితరులు ఉన్నారు.



## మానసిక దివ్యాంగ చిన్నారులతో కలసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హన్మకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన పుట్టిన రోజు వేడుకలను మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి గురువారం ఘనంగా జరుపుకున్నారు. కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. దివ్యాంగ చిన్నారులతో కొంత సమయం గడిపిన ఎంపీ వారి యోగక్షేమాలను, వారు ఏం చదువుతున్నారు, ఎందులో ప్రతిభ కలిగి ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించారు. ప్రతి ఏడాది తన పుట్టిన రోజు వేడుకలను మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

## సహకార సంఘం మార్గదర్శకాల ప్రామాణికంగా పునర్విభజన చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్:సహకార సంఘం మార్గదర్శకాల ప్రామాణికంగా పునర్విభజన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో సహకార సంఘాలు పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంల తో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల. మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు సుదూరం ఉన్నందున ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, ఇబ్బందులు పరిగణనలోకి తీసుకుని నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాలు ఏర్పాటులో మూడు సంవత్సరాలు పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు 9 అంశాలను తప్పక పరిగణలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ శాఖ ఎడిఏ బాపు, ఉద్యాన అధికారి సునీల్, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, నాబార్డు డిడిఎం చైతన్యరవి, కరీంనగర్, వరంగల్ డిసిసిబి సీఈఓలు సత్యప్రసాద్, వజీర్ సుల్తాన్ పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, ఏప్రిల్ 10 , మేజర్ సూర్య న్యూస్: అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం కాటారం మండలం కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముకాముఖీ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ సన్న బియ్యం తీసుకుంటున్న తోడె మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. తోడె మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులం ఉన్నామని అందువల్ల తనకు 24 కేజీలు ఇచ్చారని, అసంపల్లి దుర్గమ్మ ఇద్దరు ఉన్నందున తనకు 12 కేజీలు ఇచ్చారని తెలిపారు. ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తుందని తెలిపారు. జిల్లాలో





అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. ఈ రేషన్ దుకాణంలో దాదాపు 90 శాతం బియ్యం పంపిణీ జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 77 శాతం పంపిణీ జరిగినట్లు ఆయన తెలిపారు. తెల్లరేషన్ కార్డు దారులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థ పకడ్బందీగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, ఎంపీడీవో అడ్డూరి బాబు, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వర రైస్ మిల్లును పరిశీలించిన

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



మల్హర్, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని దబ్బగట్టు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర రా రైస్ మిల్లును భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గురువారం పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ 2024-25 సీజన్ కు సంబంధించిన కష్టంమిల్లిడ్ రైస్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టి నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హర్, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య : రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మల్హర్‌రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మల్లారం గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, మహిళా మండల అధ్యక్షులు కొండ రాజమ్మ, మల్లారం గ్రామశాఖ అధ్యక్షులు నేరేడుగొమ్మ రాజేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రాజునాయక్ ,మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, సీనియర్ నాయకులు మురళి, రెవెల్లి లింగయ్య, మాజీ వార్డు సభ్యులు లింగన్నపేట శ్రీధర్, మేకల రాజయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదరి మండల రాహుల్, మల్లారం యూత్ అధ్యక్షులు లింగన్నపేట రమేష్, ముంజమ్ శంకర్, ముక్కెనవేన ఐలయ్య, చైతన్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తీసుకవెళ్లండి

### పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ఘటనల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులకు అప్పగించడానికి నిర్ణయించి నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను హనుమకొండ భీమారం, సి.ఆర్ పి. ఎఫ్ కేంద్రంలో భద్రపరిచినట్లు తెలిపారు. వాటిని పోలీస్ స్టేషన్ల వారిగా గుర్తించి సబంధిత వాహన యజమానులకు నోటీసులు కూడా పంపారు. తగిన ఆధారాలతో వచ్చిన యజమానులకు వాహనాలను తిరిగి అందజేయనున్నట్లు చెప్పారు. మరింత సమాచారం కోసం సెల్ నంబర్లు 8712685143, 8712685158, 8712584557 యజమానులు సంప్రదించాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యం

### మోడీ పథకాలు ప్రజలకు వివరించాలి

### గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్

### 16వ డివిజన్ లో గావ్ ఛలో.. బస్తీ ఛలో

గీసుగొండ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య) ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని,వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేయాలని గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవి అన్నారు.గురువారం గావ్ ఛలో.. బస్తీ ఛలో..కార్యక్రమంలో భాగంగా 16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్ డివిజన్ ఇంచార్జి గా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి భూత్ కి ఇంచార్జిలను నియమించి,దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాశి అశ్విని కుమార్,కార్యక్రమ కన్వీనర్ బైకని వెంకటేష్,కో కన్వీనర్ దిలీప్,వేణు,బీజేపీ సీనియర్ నాయకులు ఆరే కుమార స్వామి,సుంకరి రాజు,బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ల్యాద రాజేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,డివిజన్ బీజేపీ నాయకులు సభావత్ నాగరాజు, గణేష్, మల్లెల శంకర్,బండారి నాగరాజు,భూత్ అధ్యక్షులు సరిత,బొంత అశోక్,గోదాసి లింగమూర్తి,పాలాబోయిన నవీన్,పర్శ నాగరాజు,బీజేపీ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి



### తుడుందెబ్బ రాష్ట్ర కో- కన్వీనర్ - సిద్దబోయిన లక్ష్మీనారాయణ

### ఆదివాసీ తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు - గుర్రం రఘు

### జాన్ పాకలో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

గీసుగొండ ఏప్రిల్ 10మేజర్ న్యూస్ (సూర్య): ఆదివాసీల కోసం అమరత్వా పొందిన 'కొమురంభీం' గడ్డ పైన ఏప్రిల్ 12,13,14 తేదీలలో ఆదిలాబాద్ లో జరిగే తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ సిద్దబోయిన లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని జాన్ పాక గ్రామంలో ఆదివాసీ తోటి (బిర్దు గోండు) సేవా సంఘం జిల్లా కార్యాలయంలో తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు అధ్యక్షతన సమావేశం జరిగింది.కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ సిద్దబోయిన లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యిఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,వరంగల్ జిల్లా తుడుందెబ్బ కో - కన్వీనర్ సోయం రాజేందర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల కోసం అమరత్వా పొందిన 'కొమురంభీం' గడ్డ పైన ఏప్రిల్ 12,13,14 తేదీలలో జరిగే తుడుం దెబ్బ మహా సభలను విజయవంతం చేయాలని, ఆదివాసీ 9 తెగలలో ప్రాతినిధ్యం ఉన్న 'తోటి' సమాజానికి పిలుపునిచ్చారు. తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొడప రఘు మాట్లాడుతూ ఆదివాసీల కోసం 28 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్న తుడుందెబ్బ ఉద్యమ సమీక్ష భవిష్యత్,ఉద్యమ కార్యాచరణ ప్రకటన ఆదివాసీల అస్తిత్వం,మనుగడ కోసం ఉద్యమించాలని,ఆదివాసీల రాజ్యాంగ హక్కుల అమలు కోసం కదలిరా వాలని,రేపటి అస్థిత్వపోరాటం , హక్కులు కాపాడుకునేలా,ఉద్యమ కార్యాచరణ ,ప్రణాళిక కొరకు ఆదివాసీ తోటి సమాజంలోని విద్యావంతులు, మేధావులు,యువత పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి తెగ నాయకులు సోయం సాంబయ్య (బీసీపీ),షెడ్మాకి సదానందం సోయం శరత్ బాబు,సోయం రవి, గుర్రం దిలీప్ పాల్గొన్నారు.

# ఈనెల 25 26 27 ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ

ఏటూరు నాగారం.ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య : ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ ఏటూర్ నాగారం మండలం కేంద్రంలో గోడపత్రికల ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా జాగటి రవితేజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి లేనటువంటి పరిస్థితి అదే విధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల కాక పేద మధ్యతరగతి కుటుంబాల నుండి చదువుతున్న విద్యార్థులకు అనేక ఇబ్బందులు పడుతున్నరు అని వారు అన్నారు దానితో పాటు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అద్దె భవనాలతో ఉన్నటువంటి ప్రభుత్వ భవనాలు నిర్మించాలని సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు పెంచామని హాస్టల్లో సంబరాలు జరిగింది కానీ ఇప్పటివరకు హాస్టల్లో ఎటువంటి బిల్లులు రాక వార్డెన్లు అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది అన్నారు ముఖ్యంగా ఈ ములుగు జిల్లాలో విద్య ప్రతి విద్యార్థికి అందజేయాలని ఈ సమస్యలను పరిష్కారం కోసం భవిష్యత్తులో విద్య అభివృద్ధి గురించి ఈ మహాసభలో చర్చించబో పోతున్నాం కావున ఈనెల 25 26 27 ఖమ్మంలో జరిగే మహాసభలను విద్యార్థి విద్యార్థులు అందరూ కలిసి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కోరుతూ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బట్ట స్వామి ,మండల అధ్యక్షులు ముఖ్యర ధనుష్, మండల నాయకులు సాయి మిథున్, రక్షయ్ , రాహుల్ తరితులు పాల్గొన్నారు.



## రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు

# సహకార సంఘాలు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 10 ,మేజర్ న్యూస్ సూర్య: రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాల కార్యకలాపాల పనితీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటు ఆవశ్యకతను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘాల పరిధిలోని వివిధ వృత్తి కుటుంబాలను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతుసేవా సహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార సంఘాలు, మత్స్యసహకార సంఘాలు, కల్లు గీత కార్మిక సంఘాల ద్వారా విస్తృత సేవలు అందించాలన్నారు.గ్రామీణ ప్రాంత





ప్రజలకు మరింత సేవలందించడానికి మరిన్ని సహకార సంఘాల ఏర్పాటు చేయాలన్నారు. రైతు ఉత్పత్తి కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను అధికారులతో సమీక్షిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమ వ్యాపార పరిధి అవకాశాలను మరింత పెంచుకొని స్వయం సమృద్ధి సాధించాలని తద్వారా రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించ వచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు.మత్స్య సహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార సంఘాలు తమ వ్యాపార పరిధిని పెంచుకొని సంబంధిత వృత్తి గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించ వలసిన అవసరం ఉందన్నారు.సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, పశుసంవర్ధన శాఖ అధికారి రాధా కిషన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, విజయడైరీ అధికారి సత్యనారాయణ, డిసిసిబి అధికారి అశోక్, సహకార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్ గా నియమించబడిన డాక్టర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇటీవల చేపట్టిన నియామక ప్రక్రియలో ఎంపికైనటువంటి 11 మంది మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్లకు గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో నియామక పత్రాలు అందజేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబి, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ మరియు ఇతర ఆరోగ్య కార్యక్రవ లు అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ స్థాయిలో అందించబడుతున్నాయి కాబట్టి అక్కడ అవసరమైనటువంటి సేవలను సమర్థవంతంగా , అంకిత భావంతో అందించాలని ఉద్బోధించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య పరమైనటువంటి ఖర్చులను తగ్గించేలా మెరుగైన సేవలందించాలన్నారు కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి విజయకుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కె లలితాదేవి, డాక్టర్ హిమబిందు డాక్టర్ రహమద్ అహ్మద్ , అడ్మినిస్ట్రేటివ్ అధికారి కె రాజేష్ కుమార్,జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి , డిపిఓ రుక్మొద్దీన్ ,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నియంత్రణ

# మన అందరి బాధ్యత

### తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్

తొర్రూర్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుతం మానవ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మాదకద్రవ్యాల వినియోగం ఒకటి. యువతను నశింపజేస్తున్న ఈ విషపు వలయం ను చేదించాల్సిన బాధ్యత మన అందరిదీ అని తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు అధ్యక్షతన గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐ గణేష్ , ఎస్ఐ ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగాసీఐ గణేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తుందని. ఇది ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని ఆయన తెలిపారు. యువత, ముఖ్యంగా విద్యార్థులు, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని కుటుంబ సభ్యులు పిల్లలపై నిరంతరం దృష్టి పెట్టాలి అని సూచించారు. ఎస్ఐ ఉపేందర్ మాట్లాడుతూ, ఇటీవల మాదకద్రవ్యాల అమ్మకాలు, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెరుగుతుందని. యువత డిప్రెషన్, ఒత్తిడి వంటి






పరిస్థితుల్లోకి వెళ్లి ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారని ఆయన తెలిపారు. వారికి మానసికంగా సహాయం చేయడం, సానుకూల మార్గనిర్దేశం ఇవ్వడం సమాజంలో మన అందరి బాధ్యత అన్నారు .మాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు కూడా బాధ్యత వహించాలని స్కూళ్లు, కళాశాలలు నియమితంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో వాటి పట్ల అప్రమత్తత గా ఉండేటట్టు చేయాలన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలను, అపరిచిత వ్యక్తులూ ఎక్కడైనా తారాస పడితే,వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు .ఇప్పటికే మాదకద్రవ్యాలకు బానిసైన వారు సమాజానికి తిరిగి వచ్చేందుకు పునరావాస కేంద్రాలు, కౌన్సిలింగ్ సేవలు అవసరమని మానసిక ఆరోగ్యం కోసం వైద్యులు, సామాజిక కార్యకర్తలు కలిసి పనిచేయాలని. సమాజంలో చైతన్యాన్ని కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ సమన్వయకర్త డాక్టర్ పార్వతి, అధ్యాపకులు శాంతి కుమార్, రవీందర్ రెడ్డి, వాల్యా నాయక్, సునీల్, అంజుమ్ ఆరా, కృష్ణవేణి, శ్రీనివాస్, విజయ్, రాధిక, రజిత తోపాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెళ్లే దారికి సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం

తొర్రూర్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ తొర్రూర్ మండల అధ్యక్షుడు కళ్యాణి ఆకాష్ డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థులు సిసి రోడ్ల లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొత్తం చెత్త పేరుకుపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో చెట్లు పెరిగి బురదమయంగా మారడంతో విద్యార్థులు అనేక అవస్థలకు గురవుతున్నారని తెలిపారు. ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల ఉపాధ్యక్షుడు మహేష్ మండల నాయకులు ప్రవీణ్ యాకన్న వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతానికి

# సమన్వయంతో పనిచేయండి



వరంగల్ , ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య: జాబ్ మేళా విజయవంతానికి వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. నేడు (శుక్రవారం) వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్తాయి లో పర్యటించి జాబ్ మేళా ను విజయవంతం చేయడం పై వివిధ విభాగాల ఉన్నతాధికారు లు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిష్టాత్మకంగా టాస్క్ వారి సౌజన్యంతో సుమారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సుమారు 10 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం బల్దియా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాలన్నారు. ఇందుకోసం ఫైర్ సేఫ్టీ కి, ఫస్ట్ ఎయిడ్, ఫుడ్ స్టాల్ ఏర్పాట్లతో పాటు మాతృమూర్తుల సౌకర్యార్థం ఫీడింగ్ రూము తో పాటు వయోవృద్ధులకు విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బ్యాంక్ లింకేజీ ,రాజీవ్ యువ వికాసం సంబంధిత కేంద్రం ఐ సి డి ఎస్ వారికి సంబంధించిన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జాబ్ మేళా లో పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుగా గ్రౌండ్ ఫ్లోర్ లో 20 హెల్ప్ డెస్క్ స్టాళ్లను అలాగే రెండవ అంతస్తులో 30 హెల్ప్ డెస్క్ స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ జాబ్

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**జాబ్ మేళా ఏర్పాట్లను బల్దియా కమిషనర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలన**

**అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాట్ల పై దిశా నిర్దేశం**

లకు మెడికల్ ఐటి ఫార్మా అగ్రి ఇంజనీరింగ్ (ట్రేడ్స్) చెందిన అభ్యర్థుల కోసం వాలంటీర్స్ ద్వారా అవగాహన కలిగించి సంబంధిత డిపార్ట్మెంట్ కు చేరుకునేలా గైడ్ చేయాలని అన్నారు. డ్యూటీ నిర్వహించే వారికి, వాలంటీర్లకు, జాబ్ మేళా లకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక పాస్ లు అందించాలని బందోబస్తు, పార్కింగ్ తో పాటు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడడం, టాస్క్ కు చెందిన 15 మంది హెచ్ ఆర్ లు వచ్చే అవకాశం ఉన్నందున వారికి సరైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యు ఏం సి కి చెందిన ఉన్నతాధికారులు మిగతా విభాగాలను సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. ఆహారపు ఏర్పాట్లు మంచి నీటి వసతి, నీడ ఉండేలా ఏర్పాట్ల ను పర్యవేక్షించి జాబ్ మేళా ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్ రెడ్డి, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్ ,ఎల్డిఎం రాజు వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పోషణ పక్షం విజయవంతం చేయాలి

**ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**పోషణ పక్షం గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్): పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం–2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయాతోఅంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్, జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు (మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 4 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో, గర్భిణులు, బాలింతలలో పోశాకాహారలోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకోనేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డిపిఆర్ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగ్స్ కుట్టడం

**సాయిబాబా దేవాలయంలో నేర్చుకోవడం సంతోషం**

**గృహిణి యాలం పద్మ**




ఏటూరు నాగారం. ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య: ఎస్బిఐ ఆర్సిటీ ద్వారా ఏటూరు నాగారం సాయిబాబా దేవాలయంలో జ్యూట్ బ్యాగ్స్ శిక్షణ లో పాల్గొనడం ఎంతో సంతోషం కలిగిందని గృహిణి యాలం పద్మ అన్నారు. మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామమని వాట్సాప్ గ్రూపులో తెలుసుకొని ఏటూరునాగారం లో ఎస్బిఐ ఆర్సిటీ ద్వారా సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్ శిక్షణ లో జాయిన్ కావడం జరిగింది. కేవలం మూడు రోజులలోనే ఆరు రకాలు లంచ్ బ్యాగ్, మార్కెట్ బ్యాగ్, సమోసా బ్యాగ్, పెన్సిల్ పౌచెస్, మనీ పర్స్, లగేజ్ బ్యాగ్, ట్రైనర్ తౌడు నాయుడు చెప్పిన విధంగా కటింగ్ తో పాటు జ్యూట్ బ్యాగ్స్ కుట్టడం జరిగింది. దీని మూలంగా ఒక యూనిట్ పెట్టుకొని కూడా పర్యావరణ పరిరక్షణలో భాగంగా జ్యూట్ బ్యాగ్స్ కుట్టి అమ్మడము మూలంగా తనకు జీవనోపాధి కూడా కలుగుతుందని యాలం పద్మ అన్నారు. ఎస్బిఐ ఆర్సిటీ డైరెక్టర్ తుల రవి మరియు పరికి కిషోర్ కు సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కు కృతజ్ఞతలు చేశారు.



## ప్రపంచ దేశాల సుందరీమణుల వరంగల్ పర్యటన ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: మే 14 న హైదరాబాద్ నుండి ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వరంగల్ పర్యటనలో భాగంగా కాళోజీ కళాక్షేత్రా న్ని సందర్శించనున్న నేపథ్యంలో అందుకు సంబంధిం చిన ఏర్పాట్లను అధి కారులు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరె న్స్ హాలులో రెవెన్యూ, పర్యాటక, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర పర్యాటక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు కాళోజీ కళా క్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో చేయనున్న ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కు మార్గ నిర్దేశం చేశారు. పర్యాటక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక నగరమైన వరంగల్ పర్యటనకు ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు వస్తున్నారని, ఇది వరంగల్ నగరానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. చారిత్రక, వారసత్వ నగరమైన వరంగల్ ప్రాముఖ్యత ను తెలియజేసేందుకు వేదిక కానుందని కలెక్టర్ పేర్కొన్నారు. కాళోజి కళాక్షేత్రాన్ని సందర్శించనున్న వివిధ దేశాలకు చెందిన సుందరిమణులకు తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే విధంగా మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకుతారని అన్నారు. కార్యక్రమం ప్రపంచ స్థాయిలో వరంగల్ పర్యాటక, వాణిజ్య అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కాళోజీ కళాక్షేత్రం సందర్శన అనంతరం ములుగు జిల్లాలోని ప్రముఖ దేవాలయమైన రామప్పను సందర్శించి అక్కడి కార్యక్రమాల్లో వారు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి శివాజీ, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య: యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, హార్వెస్టింగ్ యజమానులతో జరిగిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో రబి 2024- 25 (యాసంగి ) సీజన్ లో సుమారు 2.57 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం రానున్నౌదున, ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దశల వారీగా నియంత్రణకు సంబంధిత అధికారులందరూ ముందస్తు చర్యలు చేపట్టాలని, కోతలను దశలవారీగా చేపడితే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం దశల వారీగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వరి పంటను చేతికి అందకముందే కోయడం ద్వారా , తాలు శాతం ఎక్కువగా వస్తుందని పచ్చి పంటను కోయడం నేరంగా పరిగణించబడుతుందని , దాని కొరకు హార్వెస్టర్ యజమానులు తగు చర్యలు తీసుకొని కేవలం పూర్తిగా ఎండిన పంటను మాత్రమే కోతలు చేపట్టాలన్నారు. హార్వెస్టర్ మిషిన్లు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 18 – 20 ఆర్ .పి. ఎం వద్ద నడిస్తే మరియు బెల్టును టైట్ చేసి సరియైన గేర్ లో నడిపితే కొంతమేరకు తాలును నివారించ వచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు , ఏవోలు వరి కోతలను నియంత్రించాలని కోరారు. క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగా ఏ పంట ఎన్ని రోజులకు కోత దశకు వస్తుందో వ్యవసాయ శాఖ అధికారులకు పూర్తి అవగాహన ఉన్నందున దానికి తగినట్లుగా కోతలను నిర్వహించాలని కోరారు. ఏఈఓ లు రైతులకు ముందస్తుగా మరియు ఒకేసారి కోయవద్దని అవగాహన కల్పించాలని, క్లస్టర్ స్థాయిలో దశలవారీగా కోత కోయమని అవగాహన కల్పించాలని అన్నారు. రాకపోకలను సరిగ్గా అంచనా వేయాలని, పిపిసిఎస్ వద్ద తొందరపడకుండా పిపిసి లకు ధాన్యం తీసుకురావడానికి ముందస్తుగా తేదీ మరియు సమయాన్ని సూచిస్తూ రైతులకు టోకెన్లను జారీ చేయాలని కలెక్టర్ అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి రాజమణి, జిల్లా రవాణా అధికారి శోభన్ బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఎం ఈ ఓ లు, ఏఈఓ లు, హార్వెస్టర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.








## అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ వారోత్సవాలు



కాటారం, ఏప్రిల్ 10, మేజర్ సూర్య న్యూస్: అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ వారోత్సవాలలో భాగంగా రేగులగూడెం, అల్లిపూర్ కేంద్రాలలో హ్యాండ్ వాష్ డే ను నిర్వహించారు. మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి గంగారం సెక్టార్ లోని అల్లిపూర్, రేగుల గుడెం అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు ముసుకుల శ్రీలత రెడ్డి, అన్న పూర్ణ లు హ్యాండ్ వాష్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న పిల్లలకు సమీకృత ఆహారం తీసుకోవడం వల్ల మెదడు ఇతర అవయవాలు సకాలంలో అభివృద్ధి చెందుతాయని అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో బాలింత తల్లులు తీసుకోవాల్సిన ఆహారం గురించి పోషక విలువల గురించి తెలియజేయడం జరిగింది కచ్చితంగా సమయానుసారం మంచి నాణ్యమైన ఆహారం తీసుకోవాలని ఆకుకూరలు పాలు ,కూరగాయలు అధిక మోతాదులో తీసుకోవాలని అలాగే అందులో ఉండే విటమిన్స్ గురించి అక్కడికి వచ్చిన తల్లులకు అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో ఆయాలు లక్ష్మి, వివో ఏ రజిత, తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాల గ్రామంలో గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్10,మేజర్ న్యూస్(సూర్య): బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో గాంవ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ నిర్వహించారు.గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంఛార్జ్ గా యువమోర్చా మండల అధ్యక్షుడు మంద రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక హను మాన్ గుడి ప్రాంగణంలో స్వచ్ఛా కార్యక్రమం. రేషన్ షాప్ , అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, చెరువు కట్టలు,తూములు సందర్శించారు.అనంతరం సీనియర్ నాయకులను కలిసి స్థానిక, సంస్థాగత ఎన్నికలపై విశ్లేషణ చేశారు. గ్రామంలో బిజేపి కార్యకర్తలతో ఊరేగింపు, నిరుపయోగంగా వున్న డబుల్ బెడ్ రూముల పరిశీలనచేయడం జరిగింది. గ్రామ సచివాలయం వద్ద రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శక్తికేంద్ర ఇంఛార్జ్ కత్తుల రాజుయాదవ్ ,263 బూత్ అధ్యక్షుడు దీగోజు వెంకటయ్య, కర్క వెంకట్ రెడ్డి, యువమోర్చా నాయకుడు సురేష్ , రుద్రపు రాములు, రమేష్ , ఇనుగాల గణేష్ రెడ్డి, పి మల్లేష్ , రవి, బుగ్గ ఎల్లస్వామి, తడెం ప్రదీప్ , రవికుమార్ , మారబోయిన సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన గ్యాస్ సిలిండర్ ధర వెంటనే తగ్గించాలి

### యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్

మల్హర్, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య : పెంచిన సిలిండర్ ధరలను కేంద్రప్రభుత్వం వెంటనే తగ్గించాలని యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు అవస్థలు పడుతుంటే సిలిండర్ పై రూ. 50 పెంచి భారం మోపడం సరికాదన్నారు. సిలిండర్, ధర పెంచి కార్పొరేట్ సంస్థ లకు లాభాలు



సమకూర్చుతున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం 8 శాతం పెరిగిందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఉపశమనం కల్పించాలి కానీ ధర పెంచి ఆర్థికభారం వేయడం దారుణమన్నారు. అంతర్జాతీయ ముడిచ మురు ధర తగ్గినా, కేంద్రం ఒకేసారి సిలిండ్ప రూ.50 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పక్కగా ఉండాలి




## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, ఏప్రిల్ 10, మేజర్ సూర్య న్యూస్: రాజీవ్ యువ వికాస పథకం కింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు ఆదేశించారు. కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దరఖాస్తుదారులతో ముచ్చటించారు. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునేందుకు కడుగు ఉందని. ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించేందుకు ఇబ్బందులు ఉన్నవారు మండల ప్రజా పరిషత్ కార్యంలో సంబంధిత మండల ఎంపీడీవో కార్యాల్లో ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్లు నమోదు చేసి దరఖాస్తుదా రులకు రసీదు ఇవ్వాలని అధికారులకు సూచించారు. పథకం యూనిట్ల వివరాల ఫ్లెక్సీ ఏర్పాటుతో హెల్ప్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో అడ్డూరి బాబుకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్కులలో నేరుగా దరఖాస్తులు కూడా ఇవ్వచ్చని, దరఖాస్తులు కూడా ఉచితంగా ఇవ్వబడుతాయి అని తెలిపారు. దరఖాస్తు దారులు ఆధార్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు దారుని నుండి దరఖాస్తు తీసుకుని భద్రపరచాలని సూచించారు. దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని ఏ ఒక్కటి మిస్ కావొద్దని తెలిపారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా రిజిస్టర్ లోవివరాలు నమోదు చేసి దరఖాస్తుదారులకు రశీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయలు వరకు సబ్సిడీ యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నందున విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 సంవత్సరాలు, వ్యవసాయ యూనిట్లకు 21 నుండి 60 సంవత్సరాల వయసున్న వారు అర్హులని తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గమనించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది ఖాళీల వివరాలు అందచేయాలని ఎంపిడివోను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎంపిడిఓ బాబు, డిటి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్



కాటారం, ఏప్రిల్ 10 , మేజర్ సూర్య న్యూస్ :ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్ లో మే 7-31వరకు నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి (మిస్ వరల్ ), పోటీలను రద్దు చేయాలని తెలంగాణ లో చాకలి ఐలమ్మ,మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమల, రంగవల్లి, స్వర్ణక్క, బెల్లి లలిత లాంటి వీరనారి మణులకు పుట్టినిలు. ఎంతో పోరాట చరిత గల్ల తెలంగాణలో ఈ అందాల పోటీలను మహిళ లోకం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సంస్థల నుండి పెట్టుబడులకోసం తెలంగాణ ప్రభ్యత్వం ఆడవాళ్ళ అందాలను ఎర గా వేయడం శోచనీయం అన్నారు.మహిళలు నిత్యం అత్యాచార హత్యలకు బలవుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి అందాల పోటీలు నిర్వహించడం తగదు. కనీస ఉపాధి కరువైన పేద మహిళలు కుటుంబాలను పోషించే బాధ్యత తీసుకుని రెస్టారెంట్లు , మద్యం బార్లు లో రాత్రి పూట కూడా పని చెయ్యడానికి సిద్ధపడుతున్నారు. అలాంటి చోట్ల వారిపై అన్ని రకాలు వేదింపులు , అత్యాచార హత్యలు జరుగుతున్నాయి. కూటికి లేని నిరుపేద మహిళల్లో కూడా అందం పట్ల శ్రద్ధను పెంచి వారీ చేత కాస్మోటిక్స్ , పౌడర్లు , మేకప్ సామాన్లు కొనిపించాలని చూస్తున్నారు. పురుషుల శ్రమ మద్యం పాలైతే , మహిళల శ్రమ సౌందర్య సరుకుల పాలు చేస్తారన్న మాట. ఇక మహిళల్లో అందగత్తెలు అనాకరులు అనే విభజన పెంచి మహిళలలో ఆత్మన్యూనత భావాన్ని పెంచే కుట్రలు చేస్తున్నారని తెలిపారు ఈ న్యూనత భవానికి లోనైన మహిళలు తమ కూలి డబ్బుల్ని వీళ్ల వ్యాపారాల్లో తగలేసే కుట్రలు పన్నుతున్నారు.అందమైన మహిళలకు కొన్ని ప్రమాణాలు నిర్ణయించి ఒకరిద్దరు సంపన్న వర్గాల మహిళల్ని.అందాల సుందరి పేరుతో ఎంచుకుని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తారు. అలాంటి ప్రమాణాలకు తూగనీ 90 శాతం మహిళల్ని అంద వికారులుగా ముద్రవేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తారు.మీరు కూడా అందంగా ఉండాలంటే మా కాస్మోటిక్స్ వాడాలని పెద్ద ఎత్తున ప్రసారాలు చేస్తారు. వీళ్ల ప్రభావానికి లోనైన పురుషులు ఇవే ప్రమాణాలతో మహిళల అందాలను కొలవడానికి సిద్ధపడతారని గుర్తు చేశారు పెళ్లి చూపుల్లో కూర్చున్న మహిళల్ని వాళ్ళ చూపులతోటే ఆమె అందాన్ని కొలిచి అన్యాయంగా తిరస్కరిస్తారని,.ఆమె అందంగా లేదని ముద్రలేస్తారని అలా అనేక మంది చేత తిరస్కరించబడి , పెళ్లికి అర్హత లేని మహిళగా ముద్రవేసు కుంటున్నారని ఈ సమాజం. ప్రేమ , పెళ్లి , సంసారా నికి కూడా అందమే ప్రధాన అర్హతగా నిర్ణయించి మహిళల్ని అనర్హులుగా ముద్ర వేస్తుందని తెలిపారు. ఈ సమాజం.ఈ ముద్రల నుండి బయట పడడానికి మహిళలు అనివార్యంగా కాస్మోటిక్స్ వాడడానికి పూనుకుంటారని బ్యూటీ పార్లర్ చుట్టూ తిరుగుతూ లక్షల రూపాయలు దారపోస్తారని అన్నారు. . అందం పెరగలేదనే న్యూనత భావంతో మానసికంగా కుంగిపోయి అనారోగ్యం పాలవుతారని. నాసి రకం క్రీములను వాడడం ద్వారా తీవ్రమైన చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని. బరువు తగ్గి నాజూకుగా కనిపించడం కోసం ఏవేవో పౌడర్లు తాగుతూ అనారోగ్యాల పాలై చివరికి ప్రాణాలు కోల్పోయిన వాళ్ళు లెక్కలేనంత మంది ఉన్నారని తెలిపారు. 140 దేశాలకు చెందిన మహిళలు మిస్ వరల్ అందాల పోటీలలో పాల్గొనే దానికి తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని, అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల వల్ల మన తెలంగాణ సంస్కృతి విధ్వంసం అయ్యే ప్రమాదం ఉన్నదని. టూరిజం పేరు మీద ఇక్కడ విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుపుతారని, వినోదాల పేరుతో హద్దు పద్దు లేకుండా పబ్బులు , క్లబ్బులు తెరిచి విష సంస్కృతిని పెంచుతూ యువతను పెడ దారి పట్టించే ప్రమాదం ఉన్నదని., మహిళలను అంగడి సరుకుగామార్చే వ్యాపార, వాణిజ్యలకు తోడు, ప్రభుత్వం సైతం మహిళల అందాల పై వ్యాపార ధోరణి అవలంభించడంసిగ్గుచేటని అన్నారు.చాకలి ఐలమ్మ పేరు యూనివర్సిటీకి మహాలక్ష్మి లాంటి పథకం మహిళలకు ప్రవేశపెట్టిన ప్రభుత్వం అందాల పోటీలకు అథిత్యం ఇవ్వడం మహిళల ఆత్మగౌలరవన్నీ కించపరచడమే అని అన్నారు.ప్రపంచ అందాల పోటీలను రద్దుచేయాలనీ తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్ చేస్తుందని ఆకుల లలిత పేర్కొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం



కన్నాయిగూడెం, ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ సూర్య ): భావి భారత పౌరులైన చిన్నారులకు ద్రుష్టి లోపం, అందత్వం రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్ బి ఎస్ కే డాక్టర్. తిరుపతి అన్నారు. గురువారం రోజున కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో గల 1,2,3,4 అంగన్వాడీ కేంద్రాల్లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య (చిట్టి కళ్ళకు రక్షణ )కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో 0నుండి 6సంవత్సరాల వయసు గల వారికి కంటి పరీక్షలు చేపించడం జరిగింది. పిల్లల, ఎత్తు బరువులు మరియు జబ్బా కొలతలు పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తల్లిదండ్రులతో మాట్లాడి వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ పుష్పవతి, ఆర్ బి ఎస్ కే నోడల్ ఆఫీసర్ నరహరి, ఫార్మాసిస్టర్ భాస్కర్, ఏఎన్ఎం రజిని,అంగన్వాడీ టీచర్లు తిరుమల, పార్వతి, నర్సమ్మ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే పొలం బాట

### వర్ధన్నపేట ఏడిఈ నటరాజ్



రాయపర్తి, ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ సూర్య): రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే పొలం బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వర్ధన్నపేట ఏడిఈ నటరాజ్ అన్నారు. గురువారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏ డి ఏ నటరాజు మాట్లాడుతూ ఓవర్ లోడ్ ట్రాన్స్ ఫార్మర్ లు తమ దృష్టికి తీసుకు వస్తే అతి త్వరలో ట్రాన్స్ ఫార్మర్ లను మారుస్తామని అన్నారు.ఎండాకాలంలో గాలి దుమరాలకు లైన్లు, విద్యుత్ స్తంభాలు కూలీ పోవడం జరుగొచ్చని రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అలాంటి సంఘటనలు సంభవిస్తే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మోటర్ల దగ్గర కెపాసిటర్ పెట్టుకోవాలని వివరించారు. రైతులు విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలారం సబ్ ఇంజనీర్ ముజాఫర్, కాట్రపల్లి ఇంచార్జి లైన్మెన్ బానోత్ శ్రీను, అన్వర్,సునీల్, రైతులు కుమార్,కాజామియా,యాకు, కొమురయ్య,శీను, రఫీ,రియాజ్, అఫ్జల్, అశోక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



రాయపర్తి,ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ సూర్య):రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దనే ఉద్దేశంతో,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు.గురువారం మండలంలోని తిరుమలాయపల్లి, గన్నారం, కొండూరు, జింకు రాం తండ,కాట్రపల్లి,కిస్టాపురం, మొరిపిరాల,మైలారం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్,మండల వ్యవసాయధికారి వీరభద్రం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్, మండల సెల్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్,దేవస్థాన డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండీ నయీమ్, రత్నాకర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి,వనజ రాణి,పాల్వంచ కోటేశ్వర్,ఖాజామియా,ఐరెడ్డి ఎల్లారెడ్డి, లెతాకుల యాదవ రెడ్డి,మద్దెల వెంకటేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు నరోత్తమ్ రెడ్డి, చిట్టే ఎల్లేష్, గుగు లోత్ సర్వన్, కుక్క ల రాములు,రామ్ చందర్ రెడ్డి,గజవెల్లి శేఖర్, జనగాం యాకయ్య, జినుగు సోమిరెడ్డి,సూధుల నిఖిల్, వశపాక ల్లయ్య, బండి రమేష్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలి

## బడిబాట కరపత్రాన్ని విడుదల చేసిన ఎంఈవో ప్రభాకర్, కాంప్లెక్స్ స్కూల్ హెచ్ఎం కృష్ణకుమారి

రేగొండ,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వం అన్ని సౌకర్యాలు గల విద్యాబోధనతో కూడిన మౌలిక సదుపాయాలను విద్యార్థులకు అందజేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం కృషి చేసే బాధ్యత మనందరిపై ఉందని రేగొండ ఎంఈఓ ప్రభాకర్, రేగొండ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రేగొండ స్కూల్ కాంప్లెక్స్ పరిధి పాఠశాలల ఉపాధ్యాయులతో బడిబాట కరపత్రంను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న అనేక ప్రయోజనాలను, కాంప్లెక్స్ పరిధిలో ఉన్న విద్యార్థులందరు సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను సద్వినియోగం చేసుకొని, అన్ని అర్హతలతో ఉపాధ్యాయులు అందజేస్తున్న విద్యను అభ్యసించి మంచి భావిభారత పౌరులుగా తయారు కావాలని ఎంఈఓ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి అన్నారు.ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షుడు దుస్స సధాకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరూ బడిబాట కార్యక్రమ ఉద్దేశంను ఒక ప్రణాళిక బద్ధంగా ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పుతు, అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభరీతిలో అర్థవంతంగా బోధన చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఎక్కువ శాతం మళ్ళించాలని ఆయన అన్నారు.రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చేరే సంఖ్య శాతాన్ని పెంచేలా కృషి చేయాలని పిఆర్టియు మండల అధ్యక్షులు సధాకర్ తోటి ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దుస్స సధాకర్, ములకల తిరుపతి, సనత్ కుమార్, మోహన్ సింగ్, నాయుడు, విజయ్ కుమార్ ,సాగర్ కాంప్లెక్స్ సిఆర్పి బుర్ర రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం ను నిరుద్యోగి యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్



తాడ్వాయి ఏప్రిల్ 10మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం కు ఇంకా గడువు నాలుగు రోజులు మాత్రమే ఉంది నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. రెండు రోజులు సెలవు ఉన్నందున మండలంలోని నిరుద్యోగులు మీసేవ ఆన్లైన్ ద్వారా ( లేదా) ఆఫ్లైన్ ద్వారా కూడ దరఖాస్తు చేసుకోవచ్చు గ్రామ పంచాయితి పరిధిలోని సంబంధిత గ్రామ కార్యదర్శులకు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్,క్యాస్ట్ సర్టిఫికెట్(రేషన్ కార్డు) లేదా ఇన్కమ్ సర్టిఫికెట్ , పాన్ కార్డు,విద్యార్హత సర్టిఫికెట్ లు జిరాక్స్ అందించాలన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకే పాదయాత్రలు



కాటారం, ఏప్రిల్ 10, మేజర్ సూర్య న్యూస్: రాజ్యాంగ పరిరక్షణ కోసం ఏఐసీసీ , మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండ్రాత్ పల్లి, మల్లారం, గూడూరు, రఘుపల్లి, ధర్మసాగర్ గ్రామాలలో పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. గ్రామస్తులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారాధ్యంలో రచించబడిన భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు అందుతున్న హక్కులు బాధ్యతలు, గిరిజన, దళితులు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను వివరించారు. ఈ కార్యక్రమంలో చీర్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, కోడి రవికుమార్, కొట్టే ప్రభాకర్, కొట్ట శ్రీహరి, జాడి మహేశ్వరి, శకుంతల, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు నిర్వహణ కమిటీ ఎన్నిక



ములుగురూరల్, ఏప్రిల్ 10 ( మేజర్ న్యూస్ సూర్య ) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో గురువారం ఎన్నుకున్నారు. దళిత సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఇరుగుపైడి మాదిగ, అధ్యక్షులుగా చంటి భద్రయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా ముంజాల బిక్షపతి గౌడ్, కార్యదర్శిగా రొంటాల బిక్షపతి, గౌరవ సలహాదారులుగా గుగ్గిళ్ళ సాగర్, ప్రచార కమిటీ సభ్యులుగా రాజమల్ల సుకుమార్, నక్క బిక్షపతి, చుంచు రవి, మాట్ల సంపత్, వట్టెం జనార్ధన్ ఆదివాసి, బొమ్మ కంటి రవి, వర్మ, బిట్ల కొమురయ్య, నక్క రాజు, పుల్లూరి కర్ణాకర్ మాదిగ, మరాఠి రవీందర్ మాదిగ, రాహుల్ నాయక్, కాకి రవి పాల్, కోతి కార్తీక్ మాదిగ, వావిలాల స్వామి, చెన్నం స్వామి, తోకల శివ, తాళ్ల పెల్లి అంబేద్కర్, కోడారి సాంబయ్య, కడపాక రాజశేఖర్ వర్మ, గొర్రె పాటి తరుణ్ మహారాజ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నేను ఛైర్మెన్ పదవిని కొనుక్కోలేదు



### అప్పుడు ఇప్పుడు అలాంటి నీచ సంస్కృతి నాకు లేదు

### దేవాలయాన్ని రాజకీయాలకు వాడుకోవద్దు

### గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కోటి పది లక్షలు ఇచ్చారు

### చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు

స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),ఏప్రిల్10,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కోటి రూపాయలు ఇచ్చి చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పదవి కొనుక్కోలేదని అటువంటి నీచ సంస్కృతి తనకు ఎప్పుడు లేదని ఎమ్మెల్యేనే పల్లగుట్ట గ్రామాభివృద్ధి పనులకు కోటి పది లక్షలు ఇచ్చారని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజన్న ఆరోపణలు వాస్తవం కాదని చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు.గురువారం చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఛైర్మెన్ శ్రీధరరావు మాట్లాడారు.ముందు గా ఆయన ఎంపీ కడియం కావ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య దేవునూరు భూముల గురించి బుధవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి దేవస్థానం గురించి మాట్లాడడం జరిగిందన్నారు.తాను కోటి రూపాయలు ఇచ్చి ఛైర్మెన్ పదవీ నుక్కోన్నానని రాజయ్య అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రాజన్న వద్ద దేవస్థాన ఛైర్మెన్ గా చేయడం జరిగిందని ఆయన అలా మాట్లాడం సరికాదని ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నానని అన్నారు.తాను అప్పుడు ఇప్పుడు ఒకే తీరుగా ఉన్నానని దేవస్థాన అభివృద్ధికి కృషి చేయడం తప్ప తనకు వేరే ఏమి తెలియదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు కోటి రూపాయలిచ్చే స్థాయి తనకు లేదని అసలు విషయం అందరికి తెలియదని తాను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ చదువుతున్నప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆనాడు తనకు కెమిస్ట్రీ లెక్చరర్ పాఠాలు చెప్పారని అప్పటి నుంచి ఆయన క్యారెక్టర్ ను చూస్తున్నానని అటువంటి ఆయనపై రాజయ్య ఈ విధంగా మాట్లాడడం సరికాదన్నారు. నిజం చెప్పాలనే తాను ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందన్నారు. ఎదుకంటే నిజం గడప దాటకముందేఅబద్ధం ఊరంతా తిరిగి వస్తుందనే నానుడి ప్రకారం తాను నిజం చెప్పుకుంటే ప్రజలు రాజయ్య చెప్పిందే కరెక్ట్ అనుకుంటారన్నారు.తాను కోటి రూపాయలు ఇవ్వలేదని ఎమ్మెల్యే కోటి పది లక్షలు గ్రామ అభివృద్ధి పనులకు ఇచ్చారని బహుశా రాజయ్య అది చెప్పబోయి ఇది చెప్పారు కావోచ్చని చమత్కరించారు.గత ఐదేళ్లలో రాజన్నను రోడ్లు,గ్రామాభివృద్ధి,దేవస్థాన అభివృద్ధి పనులే అడిగాను తప్ప మరేమి అడుగలేదని స్పష్టం చేశారు.తాను రాజన్నను కలువడానికి వెళ్లినప్పుడల్లా అగొ వస్తున్నాడు శ్రీధరరావు రోడ్ల దేవుడు అంటాడని అనే రాజన్న తన గురించి ఇలా మాట్లాడం బాధ కరమన్నారు.దేవాలయాన్ని రాజకీయాలకు వాడవద్దని అలాగే తానేవారిదో నోటికాడి బుక్క తీసుకున్నానని అనడం సమంజసం కాదని తాను ఎవరి బుక్క లాక్కోలేదని దేవాలయానికి సేవచేయడానికి రావాలి తప్ప బుక్కలు తినడానికి రాకూడదన్నారు. 2021 నుంచి ఇప్పటి వరకు దేవస్థానం ఎంత అభివృద్ధి జరిగిందనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసని తాను ఒక్క రూపాయికూడా అవినీతి పని చేయలేదని ఒక వేళ చేస్తే తనను నిలదీయండని అన్నారు.తాను అవినీతికి పాల్పడితే ఈవో ను ఇప్పుడున్న డైరెక్టర్లను అడగండని అలాగే రాజన్న మీరిచ్చిన పాత డైరెక్టర్లను అడగాలని కోరారు.అదేవిధంగా దేవస్థాన గత కమిటీ కాలపరిమితి అయిపోయిన తరువాత మండల ముఖ్య నాయకులు వచ్చి తనను ఛైర్మెన్ చేయమని అడిగితే తాను చేయనని అనడం జరిగిందని నాయకులు వారంతట వారు వెళ్లి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వినతి పత్రం ఇచ్చిన రెండు నెలల తరువాత ఎమ్మెల్యే తనకు ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు.

తాను వెళ్లి ఎమ్మెల్యేకు కోటి రూపాయలిచ్చి పదవి కొనుక్కోవ డమనేది తప్పుడు ఆరోపణ అని కాబట్టి దేవస్థానాన్ని రాజకీ యాలకు వాడుకోవద్దని శ్రీధర రావు హితవు పలికారు.ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్,ధర్మ కర్త మండలి సభ్యులు రమేష్,వేముల వెంకటేశ్వర్లు,చెట్కురి రవి,గోలి రాజశేఖర్,పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ చిర్ర నాగరాజు,జిల్లా నాయకులు బిమ్మిశెట్టి బాలరాజు,రత్నాకర్ రెడ్డి,తెల్లారపు శ్యామ్ సుందర్ రెడ్డి,వేల్పుల గట్టయ్య,కుంచాల సంపత్ రాజు, జీడీ ఆనందం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, మండలాధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### ఐ.హెచ్.ఆర్. సి జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న

ములుగు రూరల్, ఏప్రిల్ 10 ( మేజర్ న్యూస్ సూర్య ) : ఇటీవల కురుసిన అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఐ.హెచ్.ఆర్. సి జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కమిటీ సమావేశాని బానోతు వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం, వడగల్ల వానతో పంటలు దెబ్బతిని ఎకరానికి 40 వేల వరకు నష్టపోయారని, మామిడి, మిర్చి, బొప్పాయి, అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, నష్టపోయిన ప్రతీ రైతుకు పంటను బట్టి పరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఈదురుగాలి ఇండ్ల పైకప్పులు కొట్టుకుపోయి నిరాశ్రయులైన కుటుంబాలను కూడా ప్రభుత్వం గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి డిమాండ్ చేశారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్య సునీల్, ఉపాధ్యక్షులు కంచర్ల రాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ, సహాయ కార్యదర్శి నందు, కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ములుగు ఎంఈవోగా వజ్జ తిరుపతి



ములుగురూరల్, ఏప్రిల్ 10 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మండల విద్యాశాఖాధికారిగా వజ్జ తిరుపతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న పీజీహెచ్ఎం తిరుపతి విద్యార్థుల సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఏ.మధుసూదన్, జనగాం బాబురావు, పద్మాకర్ రెడ్డి, మంకిడి రవి, కంచు ప్రభాకర్, సీఆర్పీ పాడ్య కుమార్, రికార్డు అసిస్టెంట్ దిలీప్, చిరంజీవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల భద్రత మెరుగు పర్చడానికి టీజీఎస్ పీడీసీఎల్ కృషి: ఎస్ఈ మల్చూర్ నాయక్



ములుగు రూరల్, ఏప్రిల్ 10 ( మేజర్ న్యూస్ సూర్య) : క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల భద్రతను మెరుగు పరచడానికి టీజీఎన్పీడీసీఎల్ చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగా ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామని భూపాలపల్లి ఎస్ఈ (ఆపరేషన్) మల్చూర్ నాయక్ అన్నారు. గురువారం ములుగులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి విద్యుత్ ఉద్యోగులకు ఎల్సీ (లైన్ క్లియర్) అప్లికేషన్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. ఉద్యోగులు విధుల్లో జాగ్రత్తగా ఉండాలని, పోల్ లేదా లైన్ పై ఉన్నప్పుడు పనిచేసే విధానంపై తర్ఫీదు పొందాలన్నారు. ఎప్పటికప్పుడు ఫొటోలు తీసుకోవాలని, సబ్ స్టేషన్ ఆపరేటర్లు ఎల్సీ ఇచ్చేముందు సంబంధిత ఏఈతో కన్ఫర్మేషన్ తీసుకొని సమన్వయం చేసుకోవాలని సూచించారు. అందుకు గాను ప్రత్యేక యాప్ ను రూపొందించామని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అతి త్వరలోనే ఆన్లైన్ లో నమోదు చేసిన తరువాత పనిచేసేవిధంగా యాప్ ప్రారంభం కాబోతోందన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది తీసుకోవాల్సిన భద్రతపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డీఈ మల్లేషం, ఆపరేషనల్ డీఈ పులుసం నాగేశ్వర్ రావు,ఏడీఈ వేణుగోపాల్, ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపురం లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక





గణపురం రూరల్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల లారీ ఓనర్స్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా అన్నం జగ్గారావు, ప్రధాన కార్యదర్శిగా కొవ్వూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా యాసం హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా కోడగాని అనిల్, పోలు రాజేందర్, ఉప కార్యదర్శిగా కెక్కర్ల నరేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి లారీ ఓనర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విరాళం..

### రూ.25 వేలు నగదు అందజేత..



కేసముద్రం,ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి తండాలో నిర్మిస్తున్న దుర్గమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులకు గురువారం రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తన వంతు విరాళంగా రూ. 25 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు జాటోత్ హరీష్ నాయక్, బానోతు బాలు నాయక్,బానోతు వెంకన్న,భూక్య రవి, బానోతు వెంకన్న తో పాటు పలువురు తండావాసులు పాల్గొన్నారు.

## దోపిడి రహిత సమాజ నిర్మాణమే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ లక్ష్యం...

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్..



కేసముద్రం,ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య): సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషన్న స్థూపావిష్కరణ సభ పోస్టర్ ను కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైనశివారపు శ్రీధర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ.. గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ పోరాట నాయకుడు కామ్రేడ్ ముక్తార్ పాషన్న స్థూపం బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఈనెల 15న ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. దేశంలో పేదోడి రాజ్యం తేవడానికి భూమి భుక్తి పోరాటంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీలను ఏకం చేసే ప్రయత్నంలో 2020 సెప్టెంబర్24న కరోనా మహమ్మారి కాటుకు బలైన అమరుడు ముక్తార్ పాషన్న అని, ఆయన చేసిన పోరాటాలను, కార్యకర్తలకు చూపిన మార్గం ఏకైక బాట నక్సల్బరి పోరాట బాట అంటూ చంద్ర పుల్లారెడ్డి ,రామ నరసయ్య, బాటన్న, కోటన్న, కొండన్న తదితర నాయకులు సాగించిన ప్రతిఘటన పోరాట రాజకీయాల ప్రభావంతో నక్సల్బరి శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించినప్పుడే పేదరిక నిర్మూలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొట్టం అంజయ్య, మండల నాయకులు వాంకుడోత్ హాథీరం, అంబటి నాగమల్లు,ఐఎఫ్టియు పిన్నోజు చంద్రమౌళి, బెజ్జంకి బ్రహ్మచారి, ఐఎఫ్టియు కాసు సారంగం, పానుగంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి



సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

పాలకుర్తి ఏప్రిల్ 10మేజర్ న్యూస్ (సూర్య)పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలు గృహ వనరులకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ ధర పెరగడం వలన నిత్యవసర సరుకుల ధరలు అన్ని పెరుగుతాయని దీనివలన సాధారణ ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సరుకుల వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. సామాన్య పేద మధ్యతరగతి వారు గ్యాస్ ధర చూస్తే కట్టెలపోయే మేలు అనేటువంటి పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ వినియోగదారులపై భారం మోపుతోందన్నారు. పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని లేనియెడల ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, నాయకులు కౌడగని మల్లేష్, నక్క రవి, శ్రీలత, సిఐటియు నాయకులు జి పరశురాములు, కుమార్, ఎల్లయ్య, మైబు, అబ్బాస్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల దాతృత్వం..

### అంగన్ వాడీ కేంద్రానికి రూ.5 వేల విలువైన కూలర్ అందజేత

### గర్భిణీ స్త్రీలు,పిల్లలకు రక్తహీనత గురించి అవగాహన



కేసముద్రం,ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య): వేసవి కాలం నేపథ్యంలో చిన్నారుల సౌకర్యార్థం కేసముద్రం మున్సిపల్ కేంద్రం, పాత బజారు లోని అంగన్ వాడీ కేంద్రానికి చెందిన పలువురు చిన్నారుల తల్లిదండ్రులు రూ. 5 వేల విలువైన కూలర్ ను విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అదేవిధంగా పోషణ్ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా గురువారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారులకు రక్తహీనత, హ్యాండ్ వాష్ ,పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రానికి కూలర్ బహుకరించిన చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్ ఈ.రాజమణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ, అంగన్ వాడీ టీచర్ ఈ. రాజమణి, నాగనబోయిన సునితావెంకటేశ్వర్లు, ముత్యాల నాగమణి, ముల్క చంద్రకళ,వెలుగు సీఏ దొడ్డ అనసూర్య, వద్ది సౌమ్య, వద్ది ఉదయ, మహమ్మద్ నగ్మా, మహ్మద్ జహీరా,బి. శిరీష, ఆశా సుజాత, ఆయా అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు రాజకీయాలు పవిత్రమైనవి

- కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ
- వంటగ్యాస్ ధరల పెంపుపై మోదీ సర్కార్ ప్రజలను మోసం చేసింది
- ఎర్రజెండా భూపోరాటాలతోనే పేదలకు భూములు
- ఘనంగా కమలాపూర్ గ్రామ సీపీఐ మహాసభ

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు



కమలాపూర్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య :- కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కమలాపూర్ కమ్యూనిటీ హాల్లో గ్రామ శాఖ సిపిఐ మహాసభ జక్కు రాజు గౌడ్ అధ్యక్షత నిర్వహించారు. ఈ మహా సభ కి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరై సీపీఐ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సీపీఐ ఆవిర్భావం జరిగి వందేళ్లు పూర్తి కావస్తున్నదని ఈ వందేళ్లలో అనేక త్యాగాలు చేసిందని అన్నారు. జాతీయ స్థాయిలో భూపోరాటానికి పిలుపునిచ్చి దేశంలో భూ సంస్కరణల అమలుకు సిపిఐ కారణమైందని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడింది సిపిఐ కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐ ది అన్నారు. పేదలకు భూములు పంచి వారి పక్షాన నిలబడి ప్రభుత్వాలపై కొట్లాడింది సీపీఐ మాత్రమే నని అన్నారు. దేశంలో సిపిఐ, ఆర్ఎస్ఎస్ ఒక్కసారే పుట్టిన ఆర్ఎస్ఎస్ మతం పేరుతో విభజన రాజకీయాలు నేర్పించిందని సీపీఐ మాత్రం గౌరవప్రథమైన రాజకీయాలు చేసిందని అన్నారు. వ్యాపారులు, కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చేరి రాజకీయాలను కలుషితం చేశారని కాని కమ్యూనిస్టుల రాజకీయాలు అలా కావని అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షాన నిలబడుతారని అన్నారు. దేశంలో నక్సలైట్లను లేకుండా చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పడం వీధి రౌడీ వ్యాఖ్యలను తలపిస్తోందని, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే అమిత్ షా ఆ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భూమి కోసం పోరాడే కమ్యూనిస్టుల నైనా, నక్సలైట్లను అయినా లేకుండా చేయడం ఎవరి తరం కాదన్నారు. నక్సలైట్ల తో సహా కమ్యూనిస్టుల పునరేకీకరణ కోసం తాము కృషి చేస్తున్నామని, నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి వచ్చి తమతో కలిసి రావాలన్నారు. ఏడు జన్మలు ఎత్తినా మోడీ, అమిత్ షా పేదల ఉద్యమాలను అణిచివేయలేరని, కమ్యూనిస్టులను ఏమీ చేయలేరన్నారు. ప్రపంచంలోనే కమ్యూనిస్టులు లేని దేశం ఉండదని ఇది నగ్న సత్యమని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కలుషితం అయ్యాయని అన్ని పార్టీలు అవినీతి కుంబ కోణాలలో మునిగిపోతున్నాయని అన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి దేశ ప్రజలను మోసం చేసిన మోదీ సర్కార్ కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,మండల కార్యదర్శి నకిర్త ఓదేలు,నాయకులు ధర్మల రామ్మూర్తి, నెట్టెం నారాయణ,బొజ్జం లక్ష్మి, జేరిపోతుల శిరీష,గోలి మహేందర్,మాట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరణ



పాలకుర్తి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల తహసీల్దార్గా మేర నాగేశ్వర చారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా తరిగొప్పుల మండల నుండి ఆయన బదిలీపై పాలకుర్తికి వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ జనగామ ఆర్డీవో కార్యాలయ ఏవో గా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో నాగేశ్వర చారి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణు కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్యాస్ ధర పెంపు ను వెంటనే ఉపసంహరించు కోవాలి-జల్లే జయరాజు..



కేసముద్రం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య):సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మండలంలోని ఇంటికన్నె గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి ముద్ర కోళ్ల శ్రీను ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించినారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజ్ రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిత్యావసర వస్తువులపై ధరలు పెంచుతూ పేద నిరుపేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు 41 శాతం తగ్గినా భారతదేశంలో వంట గ్యాస్ ,డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పేద,మధ్యతరగతి ప్రజలను దోపిడీ చేస్తుందని అన్నారు. దేశంలోని ప్రజలు పనులు లేక పస్తులు ఉంటుంటే దేశంలో బిజెపి మోడీ బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిత్యావసర సరుకులు ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన వంట గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ సభ్యులు పుట్ట ముత్తయ్య,కదిరే రాజు, సోమారపు ఎల్లయ్య, వెంకటరమణ,సావిత్రమ్మ, సమ్మక్క,మమత,రమ, చిర్ర మల్లయ్య,బెజ్జం వినేష్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన తహసీల్దార్ గా ఆదేపు అండాలు బాధ్యతలు స్వీకరణ



దేవరుప్పుల ఏప్రిల్ 10 మేజర్ మేజర్ న్యూస్ సూర్య:దేవరుప్పుల మండలం నూతన తహశీల్దార్ గా ఆదేపు అండాలు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. తహసీల్దారుగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ అండాలు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధిలో భాగస్వామిని అవుతానన్నారు. నూతన తహశీల్దార్ కు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కాగా రెవెన్యూ సిబ్బంది బదిలీ అయిన తాహసీల్దార్ మహిపాల్ రెడ్డికి వీడ్కోలు పలికారు.

## ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

### ఏ సి డి పి ఓవిజయలక్ష్మి పోషణ్ పక్వాడ్ పక్షంలో గర్భిణీలకు బాలింతలకు అవగాహన



నెల్లికుదురుఏప్రిల్ 10మేజర్ న్యూస్(సూర్య) గర్భిణీలు బాలింతలుచిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలనిఏ సి డి పి ఓ విజయలక్ష్మి అన్నారు.గురువారంమండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి సెంటర్లు,మునిగలవీడు గ్రామపంచాయతీలోని అంగన్వాడిసెంటర్లు పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరంఏసిడిపిఓవిజయలక్ష్మి ,సిడిపిఓ కమలాదేవి మాట్లాడుతూ గర్భందాల్చిన రోజునుండిబిడ్డకు రెండేళ్ల నిండే వరకుఉండే దశఆ బిడ్డల భవిష్యత్తును నిర్ధారిస్తుందని అన్నారు.పుట్టే బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలన్న,పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అందాలన్న పోషక విలువలతోకూడిన ఆహారం తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి,విజయ,అంగన్వాడీ టీచర్లు అలివేలు,సుభోదర,స్వరూప, వెంకటమ్మ,వీరలక్ష్మి, బి వెంకటమ్మ,ఎస్కే జమ్మాల్,మహతి,సరోజినీ, ఆయాలు సుగుణ,లక్ష్మి,ధనమ్మతదితరులు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలి..








### కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి..

### కామారెడ్డి పల్లి లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి

పరకాల రూరల్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య: భారతదేశ రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం కామారె పల్లి గ్రామంలో కాంగ్రెస్ పరకాల మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలనీ పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మతతత్వ రాజకీయాలకు పాల్పడుతూ, రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని.నిర్వహిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా గత 11సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలనను కొనసాగిస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం తోనే దేశ ప్రజలకు స్వేచ్ఛ

### మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి



శాయంపేట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య : రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తో దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో గురువారం మండలంలోని కొప్పుల గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ జాతిపిత గాంధీ,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.కాంగ్రెస్ ర్యాలీ వల్ల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ప్రజలలో చొచ్చుకుపోవడంతో పాటు రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే బీజేపీ పెద్దలకు కనువిప్పు కలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి,చిందం రవి, మారపల్లి రవీందర్,శంకర్, మధుసూదన్,వైనాల కుమారస్వామి,మారేపల్లి కట్టయ్య, కృష్ణమూర్తి,జగన్, రాజు, రవీందర్,రామ్ రెడ్డి, తిరుపతిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి,



పెద్దవంగర, ఏప్రిల్ 10, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పసునూరి సోమిరెడ్డి కుమార్తె, బొమ్మగాని యాకూబ్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవం తొర్రూర్ లోని రామ ఉపేందర్ గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, రాసాల సమ్మయ్య, కనుకుంట్ల వెంకన్న, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్దవంగర, ఏప్రిల్ 10, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పోలేపాక పరమేష్ పెద్దనాన్న పోలేపాక నరసయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి అవిశ్వాస విడిచారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసయ్య భౌతికాయానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, దంతాలపల్లి రవి, జాటోత్ వెంకన్న, భాషబోయిన యాకయ్య, శివరాత్రి సంపత్ కుమార్, దంతాలపల్లి యాకన్న తదితరులు ఉన్నారు.

### పద్మశాలి మండల కమిటీకి సన్మానం



శాయంపేట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం( టిఆర్ పి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల కమిటీని పెద్ద కోడెపాక గ్రామ శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సామల మధుసూదన్, గౌరవ అధ్యక్షులు వావిలాల వేణుగోపాల ప్రసాద్, ముఖ్య సలహాదారులు పల్నాటి జలంధర్, గుండా రమేష్, మండల యువజన ప్రధాన కార్యదర్శి దాసరి రవి, సభ్యులు రంగు రాజేష్, మహేశ్వరం శంకరయ్య లను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ పద్మశాలి కుల గౌరవం కాపాడుతూ అందరికీ అందుబాటులో ఉండి పద్మశాలి కులానికి గౌరవం తీసుకొచ్చే విధంగా వంతు సహాయ సహకారాలు అందజేస్తానే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల నాయకులు వావిలాల వీరయ్య, మాచర్ల రవి, బొద్దుల మొగిలి, చందనాల రాజేందర్, గుల్లపల్లి రమేష్, రంగు నర్సయ్య, ముల్క రమేష్, దాసరి సాంబయ్య,కూచన సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుసంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ మద్దతు ధర 2300/- గ్రేడ్ రకానికి 2320/- ధరతో పాటు, సన్న రకానికి వడ్లకు 500/- రూపాయల బోనస్ రైతులు పండించిన చివరి గింజవరకు కొనుగోలు చేస్తాం పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల

పాలకుర్తి ఏప్రిల్ 10మేజర్ న్యూస్ (సూర్య)రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్ నాయక్ అన్నారు. పాలకుర్తి మండలంలో మల్లంపల్లి బిక్య నాయక్ తండ, కొండాపురం పెద్దతండ, పెద్దతండ బి, బమ్మెర, అయ్యంగార్ పల్లి, కోతులబాదు,దుబ్బ తండా,తీగారం,మంచుపుల గ్రామల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి లతో కలిసి ఆమెప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుంది.ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మీ ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు, వాతావరణంలో వస్తున్న మార్పుల - దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్య కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ధాన్యా కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ కృష్ణమూర్తి,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు, మాజీ ఎంపీపీలు గద్దం యాక సోమయ్య, కార్పోతుల శ్రీనివాస్,జడ్పీ మాజీ కో ఆప్షన్ ఎండి మదర్ మాజీ సర్పంచులు వీరమనేని యకాంతరావు, పోగు శ్రీనివాస్, జలగం నాగభూషణం, వాలు నాయక్, మార్కెట్ డైరెక్టర్ గోనే అశోక్ రెడ్డి, చిన్న యాకయ్య, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు హరీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదపాక భాస్కర్, బీసీ సెల్ అధ్యక్షుడు బైకని ఐలేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్ మహిళ అధ్యక్షురాలు మణెమ్మ, ఏపీఎం పిట్టల నరేందర్, సీసీలు వెంకన్న వెంకటేశ్వర్లు, అనురాధ, శోభ యాదగిరి, ఏ.ఈ.ఒ రాధిక దీపక్,, మండల నాయకులు నలమాస రమేష్, బొమ్మగాని భాస్కర్,గుగులోతు సోములు, లావుడియా బాలాజీ,మంగ అంజయ్య, లాకవత్ రవి,బత్తిని సురేష్, ముస్కు మహేందర్ రెడ్డి, వల్లాల కుమారస్వామి, లకావత్ కిషన్, జోగు పరశురాములు మరియు రైతులు,కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సాంస్కృతిక కేతనం, విప్లవోద్యమ దిక్సూచి కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) ఆశయ సాధనకై పోరాడుదాం.

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలం.

కొత్తగూడ ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రజా సాంస్కృతిక కేతనం, విప్లవోద్యమాల దిక్సూచి కామ్రేడ్,కానూరివెంకటేశ్వరరావు (తాత) 10వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో తన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవం అంజలి ఘటించడం జరిగింది.ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలంమాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కామ్రేడ్,కానూరివెంకటేశ్వరరావు కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అంటూ ప్రజల నిజజీవితంలో జీవించి ప్రజలలో సాంప్రదాయ సంస్కృతులను ప్రజల నుంచి నేర్చుకుని తిరిగి తన కలల ద్వారా ప్రజలకు బోధించిన గొప్ప విప్లవ సాంస్కృతిక ఉద్యమ కేతనం కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు అని అన్నారు. ప్రజా కళలకు హారతి పడుతూ ప్రజా సాహిత్యాన్ని అవపోసన చేసుకొని అనేక బుర్రకథలను, హరికథలను, పాటలను, యక్షగాన భాగవతాలను రాసినటువంటి వ్యంగ్య రచయిత కానూరు వెంకటేశ్వరరావు.సామ్రాజ్యవాద విష సంస్కృతి నశించాలని ప్రజా సాహిత్యం



ప్రజా కళలు వర్ధిల్లాలంటూ దోపిడి పాలకవర్గ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తన కళా ప్రదర్శనలు చేస్తూ వేలమంది విప్లవ కళాకారులను తయారుచేసిన చరిత్ర తనకుందని గోదావరి ప్రతిఘటన పోరాటంలో తన కలం గలాన్ని వినిపిస్తూ ఎంతోమందిని చైతన్యం చేసిన కామ్రేడ్ కానూరి తాతకు జోహార్లు అర్పిస్తూ తన ఆశయ సాధనకు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో తాళ్లపల్లి ప్రభాకర్, బుచ్చిరాములు, యాదగిరి యుగంధర్, రాజమల్లు, మద్దెల వెంకటేష్, విజయ, మంగన్న, రాము, వెంకన్నలు పాల్గొన్నారు.

## సీతానగరం అంగన్వాడి సెంటర్లో పోషన్ పక్వాడ ప్రోగ్రాం

### - బాలింతలు గర్భిణీలు పౌష్టికరమైన పోషకాహారం తీసుకోవాలి..- సీ డి పి ఓ నీలోఫర్ అజ్మీ

గూడూరు ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య):ఏప్రిల్ 8 నుండి 22 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ పక్వాడ ప్రోగ్రాం ను గూడూరు మండలం సీతానాగారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ నీలోఫర్ అజ్మీ హాజరై అనంతరం మాట్లాడుతూ.. గర్భిణీలు బాలింతలు పౌష్టికరమైన పోషకాహారం తీసుకోవాలని అలాగే చిన్న పిల్లలకు 2 సం.ల వయసు వచ్చే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలకు తగు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ...బాలిక విద్య అవసరం అని ఎంత ఉందో వివరించారు.కాలానుగుణంగా పిల్లలకు ఎలాంటి ఆహారం ఇవ్వాలో సూచించారు అనంతరం సూపర్వైజర్ శ్యామల దేవి మాట్లాడుతూ అంగన్ వాడి సెంటర్ లలో పోషన్ పక్వాడ ను పటిష్టంగా నిర్వహిస్తున్నందుకు పలు సెంటర్ లను కొనియాడుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్యామల దేవి, ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్, సీతానగరం గ్రామపంచాయతీ పరిధి అంగన్వాడి టీచర్స్: శ్రీలత,పూలమ్మ,కమల, గర్భిణీ స్త్రీలు:రమ, వైష్ణవి, హారిక,రమ్య,బాలింత స్త్రీలు: అంజలి,రేఖ రచన,





/ప్రసన్న, నిరోష,తల్లి దండ్రులు బివీరమ్మ,సుజాత,పుష్పమ్మ లతో పాటు పిల్లలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం



కాజీపేట ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాకడియం కావ్య పుట్టినరోజు సందర్భంగా అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సిలువేరు విజయభాస్కర్ ఎంపీ గృహానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిలువేరు భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదిన సందర్భంగా కాజీపేట అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులను అందరం కలిసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాము. వారు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవితంలో ఇంకా ఎన్నో పెద్ద పదవులు అందుకోవాలని కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘ సభ్యులు సలూరి నాగేశ్వరరావు, మాతంగి స్వామి, భుశపాక శ్రీనివాస్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, కట్టూరి శ్రీనివాస్, నదునూరి నర్సింగరావు, గుర్రపు యాదగిరి, కట్కూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ స్వీపర్లకు వేతనాలు ఇవ్వాలి

### ఆర్ డి ఓ కు వినతిపత్రం ఇచ్చిన బి ఆర్ టి యు



నర్సంపేట , ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు 9 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ ఇంకా వారం రోజులు అయితే ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ఇస్తున్నారని అయినా నేటికీ కార్మికులకు జీతాలు అందకపోవడం దారుణమని అన్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న సమయానికి వేతనాలు అందక కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. వేతనాలు అన్ని జిల్లాల్లో వచ్చి కేవలం వరంగల్ జిల్లాలో ఉన్న కార్మికులకు రాకపోవడం విద్య అధికారులు జిల్లా కలెక్టర్ సమన్వయ లోపం వల్ల జాప్యం జరుగుతుందని వెంటనే విద్య ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికులకు వేతనాలు వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ నాయకులు గొర్రె విజయ రమాదేవి లక్ష్మి మౌనిక రజిత అనిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బీరన్న దేవాలయ నూతన కమిటీ



చెన్నారావుపేట ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ (సూర్య):గురిజాల లో శ్రీ బీరన్న దేవాలయం నూతన కమిటీని నియమిచ్చిన ఎండోమెంట్ శాఖ.ఆఫీసర్ సమత ఆధ్వర్యంలో చైర్మన్ గా ఎన్నికైన ఈరా రాజకుమార్ మరియు డైరెక్టర్ గా బాల్క బాబు, డ్యాక కుమారస్వామి, అల్లి అనిల్, కారు లక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మరియు కుల పెద్ద మనుషులు రాజమల్లు, అల్లి ఐలయ్య డ్యాక బిక్షపతి మరియు కురుమ సంఘం అధ్యక్షులు దేవాలయం పూజారి మండల కుమారస్వామి కమిటీ మెంబర్స్ బొట్టు పెద్ద మనుషులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నడికుడలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే రేవూరి.





నడి కూడ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం నడి కూడ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం నందు 36 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు 36 లక్షల 4176 వేల విలువ గల చెక్కులను మరియు 34 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 10 లక్షల 99500 వేల విలువ గల చెక్కుల పంపిణీ కార్యక్రమం తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు.ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 2 00 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రజల వద్దనే పాలన సాగించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉంటున్నాయని అన్నారు. పల్లెల్లో సన్నబియ్యం పంపిణీ చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వంపై బురదజల్లే మాటలు మాట్లాడుతున్న ప్రతిపక్షాల నోరు ప్రజలే మూయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ. తహసిల్దార్ నాగరాజు. డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ. పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి క్రియాశీల సభ్యుల సన్నాహక సమావేశం





తరిగొప్పుల ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య) తరిగొప్పుల మండలంలోని అంకుషాపూర్ దుర్గామాత గుడి వద్ద బిజెపి క్రియాశీల సభ్యుల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శోభన బోయిన శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజు అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మీద చేస్తున్న యాత్రలు బూటక నాటకమని రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను రెండుసార్ల ఓడించిన ఘనత కాంగ్రెస్ అయితే బాబా సాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న బిరుదునిచ్చి గౌరవించింది బిజెపి అని అన్నారు భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయాలకు అనుగుణంగా పనిచేసే పార్టీ బిజెపి అని అన్నారు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఉచిత రేషన్ లో భాగంగా సన్నబియ్యం ఇచ్చేది నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని దీని కోసం పార్టీ కార్యకర్తలు శక్తి కి మించి పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, కాలువల రజనీకాంత్, జిల సతీష్ యాదవ్, రాజు యాదవ్, చిలువేరి వెంకటేష్, శ్రీకాంత్ నాయక్ ,సుమన్ నాయక్, రాజశేఖర్ బాపు రాజు ,బొడ్డు నాగార్జున అరవింద్ ,, హరీష్ , రంజిత్, హరీష్ అనిల్ ,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## పోచారంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఇంటింట పోషణ సంబరాలు

### ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఆంజనేయులు.

పరకాల రూరల్ ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య:అంగన్వాడీ కేంద్రాలలో అందించే పోషక విలువలు గల ఆహారం గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాలని ఆరోగ్యంగా ఉంటారని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. పరకాల మండలం పోచారం గ్రామంలో అంగన్వాడీల ఆధ్వర్యంలోఇంటింటా పోషణ సంబరాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉంటారు కాబట్టి మహిళలు రక్త హీనత కలుగకుండా పోషకవిలువలు గల ఆహారం తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా రక్తహీనత కలిసి ఉంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. కావున



ఆకుకూరలు పాలు గుడ్లు పప్పు దినుసులు ఎక్కువగా తీసుకోవాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి మంజుల శాంత గ్రామ మహిళలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కా!ముక్తార్ పాషా జీవితం కార్మిక ఉద్యమా నికి అంకితం.





## ముక్తార్ పాషాన్న కి మరణం లేదు.

## ఏప్రిల్ 15 న బయ్యారం లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర నాయకుడు, అమరుడు "కా'ముక్తార్,పాషాస్థూపవిష్కరణ, బహిరంగ సభ ను జయప్రదం చేయలని కొత్తగూడలోపోస్టర్ఆవిష్కరణ

కొత్తగూడ ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ ( సూర్య) సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు,( ఐ ఎఫ్ టి యు) జాతీయ ప్రధాన కార్యదర్శి, అమరుడు కా!ముక్తార్,పాషాన్నస్థూపవిష్కరణ ఏప్రిల్ 15 న బయ్యారం మండలం కొత్తపేటలో, మరియు బయ్యారం లోజరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలనీ కోరుతూ స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనం ముందు ఆవరణంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ నాయకులు బూర్కా బుచ్చి రాములు మాట్లాడుతూ కా!పాషా అన్న జీవితం మొత్తం కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశాడని,కార్మికుల ని ఐక్య%శీ% చేసి సంఘాలు ఏర్పాటు చేశాడాని, పెంకు కార్మికులు,టెక్ టైల్స్ కార్మికుల్ని ఏకం చేసి జీతాలని పెంచుటకు సమ్మెలు నిర్వహించాడని, కా!పాషాన్న కరోనా తో బాధపడుతూ మరణించాడని, కా!పాషాన్న మరణం కార్మిక ఉద్యమం కి ఒక తీరని లోటు అని, కా!పాషాన్న జ్ఞాపకార్థం కొత్త పేట లో ఏప్రిల్ 15 వ తేదీ న బయ్యారం మండలం లో కా!ముక్తార్ పాషా స్థూపవిష్కరణ, బయ్యారం లో భారీ బహిరంగ సభ ని విజయవంతం చేయాలనీ,ఈ బహిరంగ సభలో న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు కా!సాధినేని వెంకటేశ్వర్లు, కా!మధు అన్న, కా!గోవర్దన్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, బండారు ఐలన్న, సంధ్య అక్క లు పాల్గొంని ప్రసంగిస్తారు, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు, పి వై ఎల్, అఖిల భారత రైతు కూలీసంఘంనాయకులు, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, మద్దెల వెంకటేష్, మంగన్న,రాయుడు, మద్దెల విజయ,సారయ్య బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ





తరిగొప్పుల ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోని యాదవులు ముదిరాజులు వివిధ కుల సంఘాల ప్రజలు గురువారం రోజున పెద్దమ్మతల్లి పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలను ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు తరిగొప్పుల గ్రామ శివారులో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి మేళతాళాలతో బోనాలు యట పొట్టేలు కోళ్లు నైవేద్యం చీర సారెలు అమ్మవారి సమర్పించి తమ మనసులోని కోరికలు తీర్చి పిల్లాపాపలతో పాడిపంటలతో చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.

## టీజీ గురుకుల సెట్ లో మెరిసిన దోరవారివేంపల్లి పాఠశాల ఆణిముత్యాలు.

## 100%శాతం ఫలితాలు సాధించి, సత్తా చాటిన పాఠశాల విద్యార్థులు.

## విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు.



కొత్తగూడ ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)ఫిబ్రవరి 23 వ తారీఖున జరిగిన టీజీ గురుకుల సెట్ లో హనుమకొండ జిల్లా నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా అందులో నుండి పోయిన వారం వెల్లడించిన ప్రవేశ ఫలితాల వెల్లడిలో 10/10 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు దొరవారివేంపల్లి ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు సువర్ణ పాక క్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా యొక్క పాఠశాలలో ప్రాథమిక తరగతి వరకే ఉండడం వలన విద్యార్థులు ఈ గ్రామం మంచి పాఠశాలలో విద్యార్థులు చదువుకోవాలని పాఠశాల విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష కోసం స్పెషల్ క్లాస్ నిర్వహించము అందుకే విద్యార్థులకు ఈ రోజున పదికి పది మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలో సీట్ రావడం జరిగిందని చెప్పారు ఈసందర్భంగాఉపాధ్యాయులువిద్యార్థులనుఅభినందించారు . విద్యార్థులు తల్లిదండ్రులు సందర్భంగా చాలా సంతోషం పడ్డారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అండెం కృష్ణ అంగన్వాడీ టీచర్ భారతి పాల్గొన్నారు.

# రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి పీఏసీఎస్ సిద్ధంగా ఉంది

## పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## జిల్లా సహకార సంఘం అధికారి రాజేందర్ రెడ్డి

## పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్య:దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార సంఘం అధికారి రాజేందర్ రెడ్డి దేవరుప్పుల పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి పీఏసీఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో కృష్ణమూర్తి సిబ్బంది పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి,కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్ళాలి.

## బిజెపి గంగారం మండల ఇంచార్జి బోడ.నవీన్ నాయక్.



గంగారం ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)గంగారం మండల కేంద్రం లో బిజెపి క్రియాశీల సభ్యుల సమ్మేళనం బిజెపి మండల అద్యక్షుడు సువర్ణపాక. నరేందర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి గంగారం మండల ఇంచార్జి బోడ.నవీన్ నాయక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11,12 తేదీలలో చలోగావ్ అభియాన్ బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్నారు. అనంతరం 14 న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ నాయకులు ప్రతి గ్రామం పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలుప్రజల్లోతీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శివరామ్ నాయక్, , ఉమకార్ , కొండూరు సంతోష్, దిలీప్ చంద్ర జాడి , శంకర్ తదితరులు పాల్గొన్నారు

సూర్య



## ప్రభాకరన్న ఆశయాలను కొనసాగించాలి

### ఘనంగా చెప్యాల ప్రభాకర్ 56వ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ సూర్య):బహుజన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ ఆశయాలను కొనసాగించాలని మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు అన్నారు. మండలంలోని ముల్కనూర్ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద గురువారం చెప్యాల ప్రభాకర్ 56వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొలుగూరి రాజు మాట్లాడుతూ.. బహుజన వాదిగా, అంబేద్కర్ సిద్ధాంత కర్తగా, మహనీయుల ఆశయ సాధన కోసం ప్రభాకర్ కృషి చేశాడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రభాకర్ అలుపెరుగని పోరాటం చేశాడని గుర్తు చేశారు. ప్రజల్లో బహుజన ఉద్యమ స్ఫూర్తిని నింపిన ఉద్యమకారుడిగా ప్రభాకర్ నిలిచిపోయాడని అన్నారు. ఈ కార్యక్రమంలో షర్ఫోద్దిన్, మాడుగుల కొమురయ్య, చెప్యాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, ఎదులాపురం తిరుపతి, కండె సుధాకర్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, కండె రమేష్, కొమ్ముల రమేష్, మాడుగుల సంపత్, పోగుల శ్రీకాంత్, తాళ్లపల్లి సురేందర్, గుడికందుల విజయ్, నల్లగొండ నాగరాజు, మాడుగుల రమేష్, అరుణ్ కుమార్, రాజమౌళి, ఇల్లందుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాల సద్వినియోగం చేసుకోవాలి



శాయంపేట, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో ఈనెల 23న ఏర్పాటు చేసే మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో పాటు కార్యదర్శులు, ఐకెపిసిసిలకు, ఆశ వర్కర్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, అంగన్వాడి టీచర్లకు, స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర అధ్యక్షతన జాబ్ మేళా పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ మాట్లాడుతూ ఈనెల 23న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప కన్వెన్షన్ హాల్లో సుమారుగా 100 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొంటారని, ఈ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాలను పొందాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో ఉండే యువతి యువకులను జాబ్ మేళాకు వెళ్లే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. జాబ్ మేళాకు వెళ్లే యువతీ, యువకులు జాబ్ మేళా కేంద్రం లో ఏర్పాటుచేసిన స్టాళ్లలో క్యూఆర్ కోడ్ తీసుకొని, స్కానింగ్ చేసుకోవాలని తెలిపారు. వెళ్లే అభ్యర్థులకు బస్సు సౌకర్యంతో పాటు మంచినీళ్ల సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు, భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల ప్రత్యేక అధికారి విద్యాలత, ఏవో గంగా జమున, మండలంలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, ఐకెపిసిసిలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గత పాలనకు భిన్నంగా పనిచేస్తున్నాం..



- సన్నాళ్లకు బోనస్ తో రైతుల సంతోషం
- అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి
- రైతు సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- వెను వెంటనే కాంటాలు వేయాలి
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్

మరిపెడ,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్(సూర్య):రైతుల కళ్లల్లో సంతోషం,వారి జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ లక్ష్యమని,అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.గురువారం ఆయన మరిపెడ మండలంలోని తండ ధర్మారం గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏపిఎం రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షిరిడి సాయిబాబా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి ధాన్యాన్ని నిల్వ ఉంచి రైతులను అరిగోస పెట్టిందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ధాన్యాన్ని వెను వెంటనే కాంటాలు వేయటం జరుగుతుందన్నారు.అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నాలకు బోనస్ తోపాటు రైతు భరోసా తో రైతులను ఆదుకుంటున్నామన్నారు.రైతులు ప్రభుత్వం సూచించిన 17 శాతం తేమ ఉండేలా,తాలు లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని,కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు వెను వెంటనే రైతుల వివరాలు ఆన్ లైన్ చేసి వారి ఖాతాల్లో నగదు త్వరగా పడేలా చూడాలన్నారు.రైతులు తమ ఫోన్ నెంబర్లు ఆధార్ కార్డు నెంబర్తో అనుసంధానం చేసుకున్న తర్వాతే కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వమనటానికి తమ పని తీరే నిదర్శనమన్నారు. రైతుల బాగు కోసం అహర్నిషలు పాటు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపర్చాలని, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలు,వివో అధ్యక్షురాలు బానోతు బుజ్జి,మరిపెడ పిఎసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలకిషన్,మాజీ సర్పంచ్ వెంకన్న,ఐకెపి నిర్వాహకులు బానోతు బుజ్జి,చెన్న,బానోత్ విలేందర్,గుగులోతు రాంజీ, ప్రకాష్,మంగ్య,నరేష్,ట్యాప్ ఆపరేటర్ చిన్న,నవీన్ బుక్ కీపర్,తహసిల్దార్ డి. సైదులు,ఏవో వీరా సింగ్, ఏపీఎం రాములు,ఆర్ఐ శరత్ చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు వాగ్దానాలతో కెసిఆర్ పాలన.





అప్పుల కుప్ప గా మార్చిన పాపం కెసిఆర్ దే.

వసూళ్లకు పాల్పడితే తోలు తీయండి.

ఎన్నోచేసాం. అన్ని చేస్తాం.

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.

కురవి ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ (సూర్య):బూటకపు వాగ్దానాలతో పదేళ్ళు పాలించిన కేసిఆర్ మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేసిన పాపం కేసిఆర్ దేనని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.గురువారం కురవి మండలం మోదుగులగూడెం గ్రామం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో ఆయన పాల్గొని అంభేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం నిర్వహించిన సమావేశం లో ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ నాయకులుసంక్షేమపథకాల పేరుతో వసూళ్లు చేసేవారని కానీ ఆరోజులు పోయాయని ఆయన అన్నారు.సంక్షేమ పథకాలు ఇప్పిస్తానని డబ్బులు అడిగితే తోలుతీయండి లేదా తనకు చెప్పాలని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు.ఒక్కరికీ ఒక్కపైసా ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలలో సంవత్సరకాలంలోనే మహిళలకు ఉచిత బస్సుప్రయాణసౌకర్యం ,సన్నబియ్యం ఇచ్చినం, రైతుల కోసం రుణమాఫీ చేసినం, రైతుభరోసా యువతకు ఉద్యోగాలు సబ్సిడీ విద్యుత్ ,గ్యాస్ సబ్సిడీ ఇలా చెబుతూ పోతే ఎన్నో అమలు చేసాం అన్ని చేస్తామని ఆయన అన్నారు.అనంతరం సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.సీరోల్ మండలం లో ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,జిల్లా సీనియర్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, కొండపల్లి కరుణాకర్ రెడ్డి,బండి శ్రీనివాస్,గొల్లపల్లి రజినీకాంత్ జెర్రిపోతుల మహేష్ యూత్ మండల నాయకులు కొర్ని అనిల్, దయ్యాల శ్రీధర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో రేపు హనుమాన్ శోభాయాత్ర

## ఇంటింటికి జై శ్రీరామ్ నినాదం

భీమదేవరపల్లి, ఏప్రిల్ 10(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో రేపు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మొదటిసారిగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు అర్చకులు కోటేశ్వరాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శోభయాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. త్రికుటేశ్వర ఆలయం నుండి సా. 6 గం.లకు ఆంజనేయుని శోభాయాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో శోభాయాత్రకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం 6 గంటలకు యాత్రను ప్రారంభించనున్నారు. ఇంటింటికి జైశ్రీరామ్ నినాదాన్ని తీసుకెళ్లి, హనుమాన్ యాత్రను విజయవంతం చేయాలని కోరారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కార్యదర్శిగా దాసగాని సుమ ఏకగ్రీవం

### విద్యారంగ సమస్యలపై బలమైన ఉద్యమాలు చేపడుతాం

### కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

### ప్రైవేటు విద్యాసంస్థలు అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులు అరికట్టాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కార్యదర్శి దాసగాని సుమ డిమాండ్



దేవరుప్పుల ఏప్రిల్ 10 మేజర్ న్యూ సూర్య:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా 4వ మహాసభలు జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన దాసగాని సుమ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ జనగామ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. విద్యారంగంలోని సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం సాగిస్తానని పేర్కొన్నారు. స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే ఆశయాల సాధనలో ముందుకు సాగుతామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై అధ్యయనం చేసి బలమైన విద్యార్థి ఉద్యమాలు చేపట్టుతామని చెప్పారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. విద్యారంగానికి బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి. ప్రవేట్ విద్యా సంస్థలలో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టాలి. ప్రభుత్వ విద్య సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ఈ మహాసభల సందర్భంగా పలు భవిష్యత్ కర్తవ్యాలపై తీర్మానం చేసినట్టు తెలిపారు. 15మందితో జిల్లా కమిటీ ఎన్నికయింది తెలియజేసారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్దవంగర, ఏప్రిల్ 10, (సూర్య న్యూస్)మండలంలోని ఎల్ బి తండా గ్రామపంచాయతీకి చెందిన జాటోత్ పరమేష్ కావ్యశ్రీ నూతన దంపతుల వివాహ రిసెప్షన్ కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ తో పాటు నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, పన్నీరు వేణు, కనుకుంట్ల నరేష్ బండారి వెంకన్న, దంతాలపల్లి ఉపేందర్, కంద్యా నాయక్, జాటోత్ రమేష్, అధికారులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వ పథకాలు అర్హులు అందరికీ ఇస్తాం







### ఎమ్మెల్యే కోరం కనకయ్య

, బయ్యారం ఏప్రిల్ 10మేజర్ న్యూస్ సూర్య మండలంలో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోని రేవంత్ సర్కార్ రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ లు తదితర సంక్షేమ పథకాలను శేషబిశలు లేకుండా అందిస్తామని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం అన్నారు. మండలంలో రామచంద్రపురం పంచాయతీ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి, ప్రజలతో ముచ్చటించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులు ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారుతమ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట నామాలపాడు గ్రామాన్ని ఎంపిక చేసి గృహ నిర్మాణాలు చేపట్టి నేటి వరకు అర్హులైన వారికి ఇళ్లను లబ్ధిదారులకు అందించలేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తన ఉనికి కోసం సంవత్సరం కాలంగా నియోజకవర్గ ప్రజల పరిస్థితిని పట్టించుకోకుండా అధికారం ఉంటేనే ప్రజలు... లేకుంటే లేదు. అన్న చందాగా వ్యవహరించిన శైలి సరైనది కాదని దీని గమనించి గత ఎన్నికలలో బుద్ధి చెప్పారని, అన్నారు .స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హడావిడి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు చేస్తున్నారని ఖండించారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక రూపొందిస్తుందని, దీర్ఘకాలిక ప్రాజెక్టు సమయం పడుతుందని, స్వల్ప కాలంలో తక్కువ డబ్బుతో, నీటిలభ్యత కోసం దేవాదుల నుండి బయ్యారం చెరువుకు నీటి లభ్యతపై పర్యటించి పరిశీలించామని ,దానిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సాధ్య, సాధ్యల పరిశీలనకు ప్రభుత్వ యంత్రాంగానికి అప్పగించినట్లు తెలిపారు. నీటి వనరుల లభ్యతపై అందుబాటులో ఉన్న అన్ని వనరులను పరిశీలన చేసే క్రమంలో ఏదో జరుగుతుంది ,ఏమో అవుతుంది అనే భావాన్ని బయ్యారం మండల ప్రజలపై రుద్ది బయ్యారం మండల ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని , ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అంటూ మండల ప్రజలకు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బయ్యారం నామాలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇళ్లకు 110 మంది లబ్ధిదారున్ని ఎంపిక చేయగా వారిలో కొంతమంది అనర్హుల్గా తేలాయని అన్నారు.అనంతరం సోసైటి కార్యాలయంలో చైర్మన్ మూల మధూకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాదితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## కడియం శ్రీహరి కాంగ్రెస్ కు అమ్ముడుపోయాడు



### నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది తానే

### బిఆర్ఎస్ తలపెట్టిన సిల్వర్ జూబ్లీ మహాసభను విజయవంతం చేయండి

### రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య

ధర్మసాగర్ ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్) తెలుగుదేశం పార్టీలో ఉండి ఆ పార్టీని వెన్నుపోటు పొడిచి బీఆర్ఎస్కొచ్చి ఇక్కడ వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయిన కడియం శ్రీహరి తిన్నింటి వాసాలు లెక్క పెట్టే దొంగ అని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య తీవ్రంగా విమర్శించారు. ధర్మసాగర్ మండలం సాయి పేట గ్రామంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజయ్య కడియం శ్రీహరిని తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గంలో తానేదో చేశానని అనిపించుకోవడానికి అపశకున పక్షుల దాపరిచాడని అన్నారు. కడియం శ్రీహరి చేపట్టిన కార్యక్రమాలు ముందుకు సాగడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వమే అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధుల్లో 10 శాతం మొక్కల సంరక్షణ కోసం ఉపయోగించారని అన్నారు. గ్రామపంచాయతీలను బలోపేతం చేయడానికి వాటర్ ట్యాంకరు, ట్రాక్టర్ ,ట్రాలీ, పల్లె ప్రకృతి వనం, గ్రామ గ్రామాన నర్సరీలు, స్మశాన వాటిక నిర్మానాలు,ప్రతి నీటి చుక్కను ఓడిసిపట్టేందుకై మిషన్ కాకతీయ, ప్రతి ఇంటికి శుద్ధిచేసిన త్రాగునీరు అందించడానికి మిషన్ భగీరథ, సాగునీరు అందించదానికి కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ,దేవాదుల నిర్మాణం నియోజకవర్గంలో ఏడు రిజర్వాయర్ల నిర్మాణాలు, రైతులకు రైతుబంధు, రైతు బీమా, యువతీ యువకులకు దళిత బంధు, వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు సరిపడా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు, యువతీ యువకులు లక్షల ఉద్యోగాలు ,ఇలా ఎన్నో సౌకర్యాలను కల్పించి ఐక్యరాజ్యసమితి ద్వారా కెసిఆర్ ప్రశంసలు పొందాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పరిపాలనలో ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శించారు. మీరు ప్రకటించిన ఎన్నికల హామీలను తుంగలు తొక్కారని అన్నారు. పథకం ఏదైనా ప్రజల వద్దకు చేర్చే బాధ్యత స్థానికంగా ఉండే నాయకులకే ఉంటుందన్న విషయాన్ని మరిచిపోయిన కడియం శ్రీహరి తానేదో పొడుస్తానని ప్రగల్బాలు పలికి ఏమి చేయలేకుండా ఉపఎన్నీ క భయం తో కొట్టుమిట్టాడుతున్నాడని విమర్శించారు. ఈనెల నిర్వహించ తలపెట్టిన (బిఆర్ఎస్ బహిరంగ సభ) సిల్వర్ జూబ్లీ సమావేశాన్ని ప్రజలంతా తమదిగా భావించి పండుగ వాతావరణంలో విజయవంతం చేయాల్సిందిగా రాజయ్య కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మంత్రులను తీసుకొచ్చి మండలంలోని చిన్న గ్రామమైన ఖ్యాతంపల్లిలో అన్ని చేస్తామన్న మంత్రులు కడియం శ్రీహరి ఏమి చేయలేక కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎల్కతుర్తి వద్ద నిర్వహించనున్న రజితోత్సవ మహాసభలకు ధర్మసాగర్ వేలేరు మండలాల నుండి పదివేల మంది జన సమీకరణకై స్థానిక నాయకులు సమాయత్తమవుతున్నారని అన్నారు. డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలుపుకొని 50 వేల మందితో ఈ సభను విజయవంతం చేయనున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రభుదాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు సాయి పేట మాజీ సర్పంచ్ రవీందర్, గ్రామ ఉపసర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి కుమార్, వెంకటరాజ్యం రాజు ,భద్రయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట సర్వేను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు....



కేసముద్రం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానతో పలువురు రైతుల వరి పంట తీవ్రంగా దెబ్బతినగా గురువారం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మండలం లోని రంగాపురం,పీక్ల తండా, క్యాంపు తండా గ్రామాలలో పంట నష్ట సర్వేను నిర్వహించగా, మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు ఎ. శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాధికారి బి. వెంకన్నతో కలిసి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంట నష్టం సర్వేకు వ్యవసాయ విస్తరణ అధికారులు పంట క్షేత్రాలకు వచ్చినప్పుడు,ప్రభుత్వ నిబంధన ప్రకారం 33.33 శాతం కంటే ఎక్కువ శాతం నష్టపోయిన రైతుల పంటలను నమోదు చేయాలని,నష్టపోయిన రైతులు పంట క్షేత్రం వద్ద ఉండి సర్వే నిర్వహించు కోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, మన పరిధిలో ఉండవు కాబట్టి, రైతులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉండాలని వారు రైతులను కోరారు.పంట నష్టం సర్వే అయిన తర్వాత నివేదికను ఉన్నతాధికారుల కు నివేదిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ కు సమ్మర్ యాక్షన్ ప్లాన్

### - విద్యుత్ ఉద్యోగులకు తండా వాసులు అభినందనలు



మరిపెడ,ఏప్రిల్ 10,మేజర్ న్యూస్(సూర్య):వేసవిలో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించెందుకు నిరంతర విద్యుత్ సరఫరా కు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసినట్లు ఎన్పీడీసీఎల్ మరిపెడ ఏఈ పావని గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని చొక్ల తండాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన 25 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తొర్రూర్ డివిజనల్ అధికారి మధుసూదన్,ఏడిఈ అజయ్ ల ఆదేశాల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా లో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మరిపెడ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఎక్కడెక్కడ ఉన్నదో గుర్తించి సమ్మర్ యాక్షన్ లో భాగంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా పరిష్కరించనున్నట్లు తెలిపారు.విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న తండా వాసులకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మహమూద్,లైన్ ఇన్స్పెక్టర్ లు యాకుబ్ లైన్ మెన్ లు బికోజీ,నాయక్,ఏఎల్ఎం నాగమల్లు,కట్టర్ల సురేష్,రవి, కాలని వాసులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..



కేసముద్రం,ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల కురిసిన అకాల వర్షం వల్ల కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో పలువురు రైతులు తమ వరి పంట తీవ్రంగా నష్టపోయారని, కోతకు సిద్ధమైన పంటలు వర్షంలో తడిసి నేలపాలయ్యాయని,లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని, బాధిత రైతులను ఆదుకోవాలని రంగాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల కోశాధికారి కందునూరి మహేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భూక్యా పార్వతి లింగ్య, మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేసు ఉదయ్ గౌడ్, సాంబయ్య, వీరన్న, శ్రీను, భావ్ సింగ్, చిన్నా పాల్గొన్నారు.పంట నష్టపోయిన రైతులు గిరగాని వీరభద్రం, మాలోత్ శ్రీను, మాలోత్ బాబు, మాలోత్ రాజు మాట్లాడుతూ నోటి కాడికి వచ్చిన పంట నీటిపాలు అయిందని తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం.



**-సి పి ఐ ఆధ్వర్యంలో నల్లగంతలతో నిరసన.**

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులునల్లు సుధాకర్ రెడ్డి రెడ్డి.**

కురవి ఏప్రిల్ 10,మేజర్ న్యూస్ (సూర్య):భిన్న సంస్కృతులు ,మతాలు, కులాలు, జాతులను భాషలను ఒక తాటిపైకి తెచ్చిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా, బిజెపి తమ స్వంత ఏకపక్ష విధానాలను బరితెగించి అమలు చేయడాన్ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి మండిపడ్డారు.గురువారం కురవి మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా పార్టీ కార్యకర్తలు కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు,వక్ఫ్ బోర్డుకు సవరణలు లాంటి ప్రధానమైన నిర్ణయాలను ఏకపక్షంగా ఒంటెద్దు పోకడ నిర్ణయాలు ,సమైక్య విధానానికి బంగకరం కలిగించే కేంద్రీకృత విధానాలు, గవర్నర్ వ్యవస్థ, రాజ్యాంగ సంస్థలైన ఈ డి, సీబీఐ, ఎలక్షన్ కమిషన్ ల దుర్వినియోగం ,ప్రశ్నించే వారిని, ప్రజాస్వామ్య వాదులపై బరితెగించి దాడుల లాంటి విధానాలతో రాజ్యాంగ మూల సూత్రాలకు భంగం కలిగించే విధానాలను ప్రజలు సంఘటితంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు తురక రమేష్ బుడమ వెంకన్న కన్నె వెంకన్న నర్సింగ%శీ% గురవయ్య బొల్ల%శీ% ఉప్పలయ్య కలగూర నాగరాజు బొల్లు వెంకన్న నిలుగొండ నాగేశ్వరరావు జిన్న వీరయ్య పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త.





**-ఎస్ఐ తిరుపతి.**

బయ్యారం, ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ సూర్యఈ ఆధునిక యుగంలో టెక్నాలజీ సహాయంతో అనేక మంచి కార్యకలాపాలు,మోసాలు జరుగుతున్న సందర్భాలున్నాయి.ఈ కోవకె చెందిందే ఈ సైబర్ క్రైమ్.ఈ ఆన్లైన్ మోసాన్ని ప్రజలకు ఎప్పటికీ అప్పుడు తెలియపరుస్తూ వారిలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది పోలీస్ శాఖ.ఈ విషయమై బయ్యారం కె.తిరుపతి ఆదేశానుసారం సైబర్ మోసాల పట్ల విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు బయ్యారం మండల వ్యాప్తంగా నిర్వహిస్తూ ఆన్లైన్ బెట్టింగ్,హానీ ట్రాప్,ఓటీపీ ఫ్రాడ్స్,అపరిచిత వ్యక్తుల నుండీ వచ్చే వీడియో కాల్స్,ఆన్లైన్ గేమ్స్ పట్ల జాగ్రత్త వహించకపోతే మన బ్యాంకు ఖాతా ఖాళీ చేస్తారనీ,ఒకవేళ పొరపాటున సైబర్ ఉచ్చులో పడితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేసినట్లయితే బ్యాంకు ఖాతా హోల్డ్ లో పెట్టీ సొమ్ము రికవరీ చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఇలాంటి మోసాల పట్ల ప్రజలను చైతన్య పరచడానికి సైబర్ అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పాపారావు,కానిస్టేబుల్స్ సారంగపాణి, కనక, సుబ్రమణ్యం,రాజేశ్వరి,సుభద్ర,శ్రీలత,జ్యోతి పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




**నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్**

**పానుగంటి విష్ణువర్ధన్**

. కేసముద్రం, ఏప్రిల్ 10, మేజర్ న్యూస్ (సూర్య): గత మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను, ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన నిరుపేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను సంబంధిత వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టం చేసి దేశానికి అన్నం పెట్టే రైతుల పరిస్థితి అకాల వర్షాలతో చిన్నాభిన్నమైందని ఈ పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి పారదర్శకతతో ప్రభుత్వ అంచనాల మేరకు నష్టపోయిన రైతు కుటుంబాలకు పంట నష్టపరిహారం అందచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తూరుకు చెందిన రైతు సారంపల్లి సంజీవరెడ్డి, బాణోత్ బాస్య,బట్టు శ్రీను, మేడి సురేందర్,సుధాకర్, జల్ల సైదులు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.